ఎడిటర్ : దర్శం వారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్, శనివారం 6 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :7 పేజీలు 8వెల/5 రూ
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

## సంక్షోభంలో ఇండిగో!


తాజాగా మదీనా - హైదరాబాద్
విమానానికి బాంబు బెదిరింపు
మూడో రోజు నిలిచిన విమానయాన సంస్థ సేవలు
దేశవ్యాప్తంగా వందలాది విమాన సర్వీసులు రద్దు
విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు
ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు
విమానాల రద్దుపై వివరణకు డీజీసీఏ ఆదేశం



2లో..

# బంధం చారిత్రకం!

భారత్, రష్యా మధ్య 2030 వరకు వాణిజ్య విస్తరణకు ఒప్పందం
2030 నాటికి 100 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం లక్ష్యం
భారత్‌కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ
యూరియా, షిప్పింగ్, ఆహార భద్రత రంగాల్లో కీలక అవగాహన ఒప్పందాలు
ఇండియా నేతృత్వంలోని ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్‌లో చేరనున్న రష్యా
ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు.. శాంతి స్థాపనకు కలిసి పనిచేసేందుకు అంగీకారం
హైదరాబాద్ హౌజ్‌లో ఇరుదేశాల 23వ వార్షిక శిఖరాగ్ర ద్వైపాక్షిక చర్చలు





న్యూఢిల్లీ,డిసెంబర్, తరంగాలు:
భారత్, రష్యా మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న వ్యూహాత్మక బంధం మరో చారిత్రక మైలురాయికి చేరుకుంది. ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయి కి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక ఒప్పందాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు2030 వరకు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించేందుకు ఉద్దేశించిన ఒక సమగ్ర ఆర్థిక సహకార కార్యక్రమానికి ఇరువురు నేతలు ఆమోదం తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ హౌస్‌లో భారత్-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీ అనంత రం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

అంబరాన్నంటే లక్ష్యాలు..
ఈ శిఖరాగ్ర సమావేశంలో వివరాలు 3లో..



## పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



20వేల కోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి రోడ్డు
తాగునీరు,పాఠశాలల అభివృద్ధి
నర్సంపేటలో రూ.532.24 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఇరిగేషన్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత ఇస్తూ
తెలంగాణ రైసింగ్ సమ్మిట్ 2047 నిర్వహిస్తున్నాం
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

నర్సంపేట, 5 డిసెంబర్, తరంగాలు: పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివరంగల్ జిల్లాలోని నర్సంపేటలో హెలీపాడ్ కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిలు చేరుకోగా, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ,దనసరి అనసూయ (సీతక్క), నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ప్రభుత్వ విప్ రామ చంద్రునాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం డి రియాజ్, ఎం పి బలరాం నాయక్, ఎమ్మెల్సీ లు బస్వరాజు సారయ్య , పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, తదితరులు పుష్పగుచ్ఛాలు, పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నర్సంపేటలో రూ. 532.24 కోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అందులోరూ. 56.40 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి నెక్కొండ హెచ్ఎఎం రోడ్డు 2ఎల్ ఒపీఎస్ / 4ఎల్ లైన్ల రహదారికురూ. 82.56 కోట్లతో హనుమకొండ -నర్సంపేట- మహబూబాబాద్ హెచ్ఎఎం రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుకు నర్సంపేటలో రూ. 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులకు,రూ.130 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల మరియు వసతి గృహముల నిర్మాణ పనులకు, రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ పనులకు, నర్సంపేట పట్టణంలో రూ. 20.కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులకు,రూ.17.28 కోట్ల వ్యయంతో నర్సంపేట నుండి పాకాల హెచ్ఎఎం రోడ్డు 2ఎల్ ఒపీఎస్ లైన్ల పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. దీనితో నర్సంపేట కు విద్య, వైద్యం, రహదారి విస్తరణ వంటి ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగకరమైన రంగాలకు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రాధాన్యత లభించింది. అనంతరం జరిగిన ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూరాష్ట్రంలోరూ.20 వేల కోట్ల రూపాయల తో ప్రతి గ్రామానికి రోడ్డు తాగునీరు, పాఠశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎడ్యుకేషన్ ఇరిగేషన్ కమ్యూనికేషన్ కు ప్రాధాన్యత ఇస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ప్రొఫెసర్ జయశంకర్‌ను స్ఫూర్తిగా తీసుకుని పేదల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరాలు 2లో..

## ఆగం కావొద్దు..

మళ్లా మన ప్రభుత్వమే వస్తది
బీఆర్ఎస్ పాలనలోనే స్వయం పాలిక కేంద్రాలుగా గ్రామాలు: మాజీ సీఎం కేసీఆర్



హైదరాబాద్, డిసెంబర్, తరంగాలు:
గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని గ్రామాలన్నీ స్వయం సమృద్ధి చెంది, స్వయం పాలిత కేంద్రాలుగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని మాజీ సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. దళిత, గిరిజన, బహుజన, మహిళా వర్గాలకు, కుల వృత్తులకు నాటి బీఆర్ఎస్ ప్రభు త్వం అందించిన ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధికి అమలుచేసిన పథకాలు, పల్లె ప్రగ తికి అందించిన ఆర్థిక సహకారం, తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి తోడ్పాటును అందించాయని తెలిపారుతాను వివరాలు 2లో..



## అర్బన్‌లో స్థలాలు లేని పేదలకు త్వరలో శుభవార్త

ఇందిరమ్మ అర్బన్ గృహ నిర్మాణ పాలసీ ప్రకటించబోతున్నాం
మార్చిలోగా లక్ష ఇందిరమ్మ గృహ ప్రవేశాలు
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్:డిసెంబర్, తరంగాలు:
"రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నాం. మొదటి విడతలో 4.50 లక్షలు మంజూరు చేశాం. వాటిలో మూడు లక్షలు వివిధ దశలో ఉండగా మార్చి నాటికి లక్ష గృహ ప్రవేశాలు చేస్తాం" అని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. వచ్చే జూన్ నాటికి మరో వివరాలు 2లో..


## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం

హిడ్మా ఎన్ కౌంటర్ కట్టుకథ
మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారం తీర్చుకుంటాం
మావోయిస్టు వికల్ప్ పేరుతో మరో లేఖ కలకలం



న్యూఢిల్లీ: డిసెంబర్, తరంగాలు:
దండకారణ్య స్పెషల్ జోనల్ కమిట మీడియా ప్రతినిధి వికల్ప్ లేఖ కలకలం రేపుతోంది. నవంబర్ 27 నాటి వికల్ప్ లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చికిత్స కోసం ఓ కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడకు వెళ్లారని వికల్ప్ తెలిపారు. నిరాయుధడైన హిడ్మా సహా ఆరుగురిని పోలీసులు హత్య చేశారని వివరాలు 2లో..

# మన విద్యావ్యవస్థ దేశానికే ఆదర్శం




జనవరిలో విద్యార్థుల భాగస్వామ్య సదస్సు నిర్వహణ
రాష్ట్రవ్యాప్తంగా 'మన్యం ముస్తాబు'
మెగా పేరెంట్-టీచర్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మన్యం జిల్లా భామినిలో నిర్వహించిన మెగా పీటీఎంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేశరాష్ట్రంలో అమలయ్యే విద్యావ్యవస్థ మూడేళ్లలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందనే నమ్మకం తనకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. దీనిపై మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని, ఆ లక్ష్యాన్ని చేరుకుంటామనే నమ్మకం తనకుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం(పీటీఎం)లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంత్రి లోకేశ్, ఉన్నతాధికారులు వివరాలు 2లో..

## కేరళ తరహా విద్యావిధానం అవసరం

విద్యార్థులను దేశానికి పనికొచ్చే శక్తిగా తయారుచేయాలి
పాఠశాలలో విషయాలపై రాజకీయం తగదు
చిలకలూరిపేట మెగా పీటీఎంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



2లో..

## అర్బన్‌లో స్థలాలు లేని పేదలకు త్వరలో శుభవార్త

మొదటి పేజి తరువాయి

రెండు లక్షల గృహ ప్రవేశాలు జరుగుతాయని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన శాఖ రెండేళ్ల ప్రగతిని వివరించారు. "రాష్ట్రంలోని అర్బన్ ప్రాంతంలో స్థలాలు లేని పేదలకు త్వరలో శుభవార్త వినిపిస్తాం. మూడో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వారికి ప్రాధాన్యమిచ్చే అంశాన్ని మంత్రి మండలిలో చర్చించనున్నాం. పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న ప్రాంతాల్లోనే జీ ప్లస్ 4 పద్ధతిలో ఇళ్లు నిర్మించే విధంగా త్వరలో ఇందిరమ్మ అర్బన్ గృహ నిర్మాణ పాలసీని ప్రకటించబోతున్నాం. మధ్యతరగతి ప్రజల కోసం ప్రభుత్వానికి లాభ నష్టాల ఆలోచన లేకుండా సరసమైన ధరలకు ఇళ్లు నిర్మించి ఇచ్చే 'అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ'కి త్వరలో రూపకల్పన చేయనున్నాం. ఈ పాలసీ కింద ఓఆర్ఆర్ చుట్టూ ఒక్కోచోట పది వేల ఇళ్ల వరకు నిర్మించే ప్రతిపాదన ఉంది. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం భూములు ఖాళీగా ఉన్నాయని ఎక్కడపడితే అక్కడ ఉపాధి లేని ప్రాంతాల్లో రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి ఇవ్వడంతో ఎవరూ చేరక ఖాళీగా ఉండిపోయాయి. వీటిపై అధ్యయనం చేసి కారణాలు గుర్తించాం. పేదలు నివాసం ఉండేచోటే జీ ప్లస్3 నిర్మించి ఇస్తాం. 30/40 గజాల స్థలం ఉంటే జి ప్లస్ అంతస్తు నిర్మించుకునేందుకు అవకాశమిస్తాం గత ప్రభుత్వం గృహ నిర్మాణశాఖను పూర్తిగా రద్దు చేస్తే మా ప్రభుత్వం పునరుద్ధరించింది. నిర్మాణాల్లో పారదర్శకంగా వ్యవహరిస్తున్నాం. లంచమడిగిన తొమ్మిది మంది పంచాయతీరాజ్ కార్యదర్శులను సస్పెండ్ చేశాం. మరో ఇద్దరిని సర్వీసు నుంచి తొలగించాం. రంగారెడ్డి జిల్లా గోపన్‌పల్లి భూములను 22ఎ లో మా ప్రభుత్వం చేర్చలేదు. గతంలోనే చేర్చారు" అని మంత్రి చెప్పారు.సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదాఎల్బీనగర్‌లో సిరీస్ ఫ్యాక్టరీ భూములను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది కేటీఆర్ కాదా? అని మంత్రి ప్రశ్నించారు. ఆయన తండ్రి సీఎంగా, ఆయన మంత్రిగా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల ఎకరాలు ధారాదత్తం చేశారని ఆరోపించారు. "హిల్ట్ పాలసీలో రెండు అంశాలు భారత రాష్ట్ర సమితి పాలనలో తీసుకొచ్చినవే. ఆ దస్త్రంపై మంత్రిగా సంతకం చేసిన సంగతి కేటీఆర్ మరిచారా. గత ప్రభుత్వంలో కోకాపేట, నియోపోలిస్‌లో రూ.101 కోట్లకు ప్లాట్లు వేలం వేశారు. ఓఆర్ఆర్ నిర్వహణను కూడా వేలం వేశారు. మేం వాటిని వెనక్కు తీసుకుంటామని అన్నామా. హిల్ట్‌ను దోపిడీ పాలసీ అంటున్న కేటీఆర్‌కు ఇవి గుర్తులేవా? ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్బీనగర్‌లోని దాదాపు 40 ఎకరాల స్థలాన్ని పీవీ రాజు ఫార్మా కంపెనీకి లీజుకు ఇవ్వగా ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని ప్రజలు ఆందోళన కూడా చేశారు. ఆ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌గా మార్చింది భారత రాష్ట్ర సమితి కాదా? హిల్ట్ పాలసీపై కేటీఆర్‌కు కడుపుమంట. ఈ పాలసీపై భాజపా, భారాసలది ఒకే డ్రామా. స్క్రిప్ట్ రాసేది ఒకరు. చదివేది మరొకరు" అని విమర్శించారు.

## ఆగం కావొద్దు..

మొదటి పేజి తరువాయి

దార్శనికతతో చేపట్టిన పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. తాను దత్తత తీసుకున్న గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లు శుక్రవారం కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామస్తుల సమష్టి మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించిన కేసీఆర్.. వారికి మిఠాయిలు పంచారు. తన వద్దకు వచ్చిన గ్రామస్థులను, గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో గొప్పగా వర్ధిల్లిన గ్రామాల పరిస్థితిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా దిగజారిన పరిస్థితిని, గ్రామస్థులు కేసీఆర్ దృష్టికి తెచ్చి ఆవేదన వ్యక్తం చేశారు. నాడు విద్యుత్, సాగునీరు సహా వ్యవసాయాభివృద్ధికి అందించిన సహకారం, పల్లె ప్రగతికి క్రమం తప్పకుండా విడుదల చేసిన నిధులు, అన్ని వర్గాల కోసం ప్రత్యేకంగా అమలుచేసిన పథకాలు, అందించిన ఆర్థికసాయం గురించి గుర్తుచేసుకున్నారుఈ సందర్భంగా సమావేశంలో ఉన్న ఒక గ్రామస్థుడు మాట్లాడుతూ... 'సార్ తమరి హ యాం మా పల్లెలకు సువర్ణ యుగం. ఇప్పుడేముంది సార్ గోస మిగిలింది. అన్ని కులాలు అరిగోస పడుతున్నయి. ఏదైనా పోగొట్టుకున్నంకనే అర్థమైతది సార్. మీరు వున్నప్పుడు తెల్వలె మీ విలువ.. ఇప్పుడు అర్థమైతాంది. మల్ల మీరొస్తే తప్ప తెలంగాణ పల్లెలకు మునుపటి కళ రాదు.. మల్ల మీరే రావాలే... వస్తరు.. కాంగ్రెస్ ప్రభుత్వంల ఇగ మాగ్గాడ రోండెండ్లకే సరిపోయింది సార్' అని అన్నారుఅనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. 'మనకు అన్ని కాలాలు అనుకూ లంగా వుండయి. కొన్ని కొన్ని సమయాలు కష్టాలు వస్తయి, వాటికి వెరవకూడదు. మ ల్లా మన ప్రభుత్వమే వస్తది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తయి. అప్ప డిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవా లె' అని గ్రామస్థులకు వివరించారు'ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించు కోవాలి. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన పల్లె అభివృద్ధికి పాటుప డాలి. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దు' అని కేసీఆర్ తెలిపారుఈ సందర్భంగా వారికి జాతీయ, అంతర్జాతీయంగా పల్లెల ప్రగతికి గొప్ప వ్యక్తులు చేసిన కృషి గురించి కేసీఆర్ వివరించారు. బృందాల ఏర్పాటుకు స్ఫూర్తిదాత, ప్రొఫెసర్ యూనిస్‌తో పాటు మన దేశానికే చెందిన అన్నా హజారే లాంటి దార్శనికుల కృషిని వివరించారు. ఎర్రవెల్లి సర్పంచి, కవిత దంపతులు, ఉప సర్పంచ్ ఎడ్మ సబితాకరుణాకర్ సహా వార్డు మెంబ ర్లు, నర్సన్నపేట సర్పంచ్ బాల నర్సయ్య సహా ఇరుగ్రామాల ప్రముఖులను కేసీఆర్ సత్కరించారు.

# కేరళ తరహా విద్యావిధానం అవసరం

, నరసరావుపేట, చిలకలూరిపేట పట్టణం: రాష్ట్రంలోని పాఠశాలల్లో కేరళ తరహా విద్యావిధానం అమలుచేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులను దేశానికి పనికొచ్చే శక్తులుగా తయారుచేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో చోటుచేసుకుంటున్న సంఘటనలను కూడా రాజకీయం చేసేందుకు చాలామంది సిద్ధంగా ఉన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా పిఠాపురంలోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారుల కొట్లాటకు కులం రంగు పులిమి రాజకీయం చేసే ప్రయత్నం చేశారని. ఇలాంటివాటిపై పెద్దలు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తొలుత ఆయన వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించి పాఠాలు అర్థమవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన చెప్పిన విషయాలిలాబలాలు, బలహీనతలు తెలుస్తాయి"మంత్రి నారా లోకేశ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మెగా పీటీఎంతో పిల్లలు ఏం నేర్చుకుంటున్నారో తల్లిదండ్రులు తెలుసుకుంటున్నారు. విద్యార్థి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. గతంలో పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించేవారు. ఐఏఎస్ కృష్ణతేజ తాత మైలవరపు గుండయ్య వందల ఎకరాల భూమిని దానం చేశారని చిలకలూరిపేట వచ్చాకే తెలిసింది. ఈ స్కూలు ఏర్పాటుకు తోట చంద్రయ్య స్థలం దానమిచ్చారని అధికారులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ అలా చేయట్లేదు. ఇటీవల నేను మైసూరవారిపల్లె వెళ్లినప్పుడు అక్కడున్న పాఠశాలకు ఆటస్థలం లేదని తెలిసి నేనే కొని ఇచ్చానుసమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్. చిత్రంలో ఇంటర్ డైరెక్టర్ రంజిత్‌బాషా, జడ్పీ ఛైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, విద్యార్థి తల్లి రాజేశ్వరి, కలెక్టర్ కృతికా శుక్లా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతఇంగ్లిష్ మాధ్యమమే అక్కర్లేదడబ్బు, వస్తువులు మనకు దూరం అవుతాయేమో కానీ.. జ్ఞానం ఎప్పుడూ మనవెంటే ఉంటుంది. మహనీయుల చరిత్ర, ఇతర పుస్తకాలూ చదివితే జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చు. పిల్లలు ఉదయించే సూర్యులు. వారిలో పుస్తకాలు చదివే అలవాటు పెంచాలి. అబ్దుల్ కలాం తమిళ మీడియంలో చదివినా 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ఎదిగారు. గతంలో మాదకద్రవ్యాలను పిల్లలకు అలవాటు చేయడానికి చాక్లెట్ల రూపంలో గంజాయి పంపిణీ చేసేవారని తెలిసింది. అలాంటి వాటిని నిర్మూలించాలి. దేశభవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను తీర్చిదిద్దాలి. బూతులు తిట్టేవారి మాటలు వినవద్దు. సినిమా పిచ్చిలో పడి వారిని ఆదర్శంగా తీసుకోవద్దు. విద్యార్థుల నడవడికపై ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు దృష్టిసారించాలి.

గురువులు, తల్లిదండ్రుల ప్రభావం ఇలా. సోషల్ టీచర్ చెప్పిన పాఠం.. నా గుండెల్లో బలంగా నాటుకుపోయింది. మా హిస్టరీ టీచర్ చెప్పిన పాఠాలే సామాజిక బాధ్యత అంటే తెలిసేలా చేశాయి. ఈరోజు నేను డిప్యూటీ సీఎంగా మాట్లాడుతున్నానంటే, అందుకు ఆ రోజు వారు చెప్పిన పాఠాలే కారణ 'మా అమ్మ రోజూ సాయంత్రం 6 గంటలైతే లైట్లువేసి దండం పెట్టుకునేవారు. ఎవరికి దండం పెట్టుకుంటున్నావని ఒకరోజు అడిగాను. భగవంతుడి పేరు చెప్పకుండా.. బల్బు కనిపెట్టింది థామస్ ఆల్వా ఎడిసన్ కదా! ఈ రోజు వెలుగులకు కారణమైన ఎడిసన్‌కు దండం పెడుతున్నానని చెప్పారు. అంటే మనకు మేలు చేసినవారికి కృతజ్ఞతతో ఉండాలని అర్థమైంది" అని పవన్‌కల్యాణ్ తెలిపారు.

# సంక్షోభంలో ఇండిగో!

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 3: దేశంలోని అతిపెద్ద బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఓ వైపు బాంబు ల బెదిరింపులు.. మరో వైపు సిబ్బంది కొరత, ఇంకోవైపు సాంకేతిక లోపాల కారణంగా విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. వరుసగా మూడో రోజైన గురువారం కూడా దేశవ్యాప్తంగా పలు విమా నాశ్రయాల్లో పెద్ద సంఖ్యలో విమానాలను రద్దు చేయడంతో వేలాది మంది ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో ఇండిగో కార్యకలాపాలు స్తంభించాయిగురువారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరాల్సిన 30కి పైగా విమానాలు, హైదరాబాద్‌లో సుమారు 33 విమానాలు రద్దయ్యాయి. దేశవ్యాప్తంగా 200కు పైగా ఇండిగో విమానాలు రద్దు చేశా రు. దీని ఫలితంగా విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బుధవారం కూడా నాలుగు ప్రధాన నగరాల్లో కలిపి దాదాపు 200 సర్వీసులను నిలిపివేశారుప్రయాణికులకు క్షమాపణ

విమానాల రద్దుపై ఇండిగో స్పందించింది. తమ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగిందని అంగీకరిస్తూ, ప్రయాణికులకు క్షమాప ణలు చెప్పింది. ఊహించని కార్యాచరణ సవా ళ్లు, సాంకేతిక లోపాలు, శీతాకాలం షెడ్యూల్ మార్పులు, సిబ్బంది రోస్టరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు వంటి అనేక కారణాలు తమ కార్యకలాపాలపై ప్రభావం చూపాయని ఒక ప్రకటనలో తెలిపింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు రాబోయే 48 గంటల పాటు షెడ్యూళ్లలో సర్దుబాట్లు చేస్తున్నామని, త్వరలోనే సేవలను సాధారణ స్థితికి తీసుకొస్తామని పేర్కొందిరిరంగంలోకి డీజీసీఏఈ పరిణామాల నేపథ్యంలో, విమానయా న నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) రంగంలోకి ది గింది. విమానాల రద్దుకు గల కారణాలపై పూ ర్తి నివేదిక సమర్పించాలని, ప్రయాణికుల ఇ బ్బందులను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ అంశంపై చర్చించేందుకు గు రువారం సంస్థ అధికారులను సమావేశానికి పిలిచింది. మొన్న కువైట్.. నేడు సౌ హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానాలకు బాంబు బెదింపుమొన్న కువైట్ నుంచి హైదరాబాద్ కు వస్తున్న ఇండిగో విమానంలో మానవ బాంబు ఉందంటూ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఉన్నతాధికారులకు ఈ మెయిల్ ద్వారా సందేశం పంపిన దుండగులు తాజాగా సౌదిలోని మదీనా నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానంలో కూ డా బాంబు ఉందంటూ బెదిరించారుదీంతో ఆ విమానాన్ని గుజరాత్‌లోని అహ్మదాబాద్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. బాంబు స్కా డ్‌తో తనిఖీలు చేపట్టారు. అయితే, విమానంలో పేలుడు పదార్థాలు లేకపోవడం తో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ విమానంలో 180 మంది ప్రయాణికు లు, ఆరుగురు సిబ్బంది ఉన్నాట్లు విమానయాన సంస్థ అధికారులు తెలిపారు.

## మన విద్యావ్యవస్థ దేశానికే ఆదర్శం

మొదటి పేజి తరువాయి

సమన్వయంతో విద్యావ్యవస్థలో సంస్కరణలు అమలుచేస్తున్నారని ప్రశంసించారు. భామిని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఈ సభ నిర్వహణలో అదుర్స్ అనిపించారన్నారు. చిన్నారుల నుంచి తాను తెలుసుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయన్నారు. అన్ని అంశాల్లో పరిజ్ఞానం అందించేలా బలమైన పునాది వేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఇంకా ఏం చెప్పారంటే.మన్యం జిల్లా భామిని పాఠశాలలో విద్యార్థులతో కలిసి పాఠం వింటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశకలలకు రెక్కలు"విద్యార్థులతో ఇటీవల మాక్ అసెంబ్లీ నిర్వహించాం. వారు శాసనసభ్యులను మించిపోయారు. నూతన ఆవిష్కరణల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో భాగస్వామ్య సదస్సు నిర్వహించాలని ఇప్పుడే నిర్ణయించా. పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తా. విదేశీవిద్యకు 'కలలకు రెక్కలు' పేరిట ప్రోత్సాహం అందిస్తాం. పావలా వడ్డీకే విదేశీవిద్య రుణాలిప్పిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్యానళ్లు పెట్టుకుని విద్యుత్తు ఉత్పత్తి చేయాలి. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతకు మన్యం జిల్లాలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి ప్రారంభించిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. పాఠశాలలో ఏర్పాటు చేసిన సెల్ఫీ బాక్స్‌లో విద్యార్థులతో కలిసి ఫొటో దిగుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశఆ బాధ్యత లోకేశ్‌లోకేశ్ చదివే పాఠశాలకు నేనెప్పుడూ వెళ్లలేదు. కొన్ని అంశాల్లో వెనకబడినట్లు గుర్తించి శిక్షణ ఇప్పించా. ఆ తర్వాత చక్కగా చదువుకున్నారు. ఇప్పుడు మంత్రి అయ్యారు. విద్యాశాఖ కష్టమని చెప్పినా ఏరికోరి తీసుకున్నారు. నా భార్య భువనేశ్వరి అమెరికాలో స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం వరకు లోకేశ్‌ను తీసుకెళ్లారు. రాష్ట్రంలోని విద్యార్థులను ఆ స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత లోకేశ్‌దేభామిని పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశరుద్దితే నాణ్యమైన విద్య అందదవిద్యార్థులను స్కై, మౌంటెన్, స్టీమ్ అని మూడు విభాగాలుగా వర్గీకరించాం. క్లికర్ విధానం పిల్లలకు మరింత మెరుగైన విద్య, పరిజ్ఞానాన్ని అందిస్తుంది. అంధ విద్యార్థిని కరుణకుమారి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని అంధ మహిళా క్రికెటర్ల ప్రపంచకప్ సాధించే జట్టులో ఆడింది. భామిని విద్యార్థులూ క్రీడల్లో ఉన్నతశిఖరాలకు ఎదగాలి. మెగా పీటీఎంలో మేం ఇక్కడ, పల్నాడులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. విద్యావ్యవస్థపై రాజకీయ రంగు పడకుండా చేస్తున్నాం. పిల్లలకు పంపిణీ చేసే పుస్తకాలపై ఏ నాయకుడి ఫొటో ఇప్పుడు భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. నైతికవిలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు మాటలను పిల్లలు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. ఈ సభలో విద్యార్థి చెప్పిన నీతిపద్యాలే దీనికి నిదర్శనం. గతంలో పిల్లలు బస్తాలతో పుస్తకాలు మోసేవారు. ఇప్పుడు శనివారం నో బ్యాగ్ డే అమలుచేస్తున్నాం. విద్యార్థులను 24 గంటలు రుద్దితే నాణ్యమైన విద్య అందదు. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. భోజనం చేసిన అనంతరం సీఎం చంద్రబాబు ప్లేటును తీస్తున్న ఆయన ˇవిద్యార్థులు చదువు, వారి హాజరును తల్లిదండ్రులు ఇంటినుంచిపోషక విలువలతో ఆహారం అందిస్తున్నాం. 18 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో 26 మందికి ఒకరుంటారు. ఉపాధ్యాయుల బోధనాసక్తి పెంచేందుకు ఉత్తమవిద్య అందిస్తున్న ప్రాంతాలకు పంపించి, అధ్యయనం చేయిస్తున్నాం. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలి. గతంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా ఉంచారు. మరుగుదొడ్ల చిత్రాలు తీయించారు. వారి గౌరవాన్ని పెంచే బాధ్యత మాది. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారు తీసుకోవాలి. గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసింది. దాన్ని సరిచేస్తున్నాం.

## పేదల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజి తరువాయి

తెలిపారు.సౌర విద్యుత్ పెట్రోలు బంక్ లు ఆర్ టి సి బస్సుల నిర్వహణ బాధ్యతను మహిళ సంఘాలకు అప్పగించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన ఇందిరమ్మ చీరల పంపిణీ కోడ్ ముగిసిన వెంటనే 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు అందేలా స్వయంగా తానే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఈ చీరలు గ్రామాల్లో మహిళలకు చేర్చే బాధ్యత మంత్రులు తీసుకోవాలని సూచించారు.వైఎస్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి పేదవాళ్లకు ఇచ్చారని గుర్తు చేస్తూ%ో% పేదల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు అందిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.వచ్చే ఆర్థిక సంవత్సరం లో నర్సంపేట నియోజకవర్గంలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. 60 వేలకుపైగా ఉద్యోగాల భర్తీతో పాటు ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న సౌకర్యాలు, అభివృద్ధి అవకాశాలు వరంగల్‌కూ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మార్చి 31 లోగా వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అలాగే వరంగల్‌లో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ, ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించనున్నట్లు కూడా చెప్పారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుత ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇచ్చిన హామీ మేరకు పేదవారి కోసం ముఖ్యమంత్రి గడిచిన 2 సం.లలో ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని అన్నారు.అభివృద్ధి లో రాష్ట్రాలతో కాకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతున్నామని అన్నారు.అప్పుల కుంపటిలో ఉన్న రాష్ట్రం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారుపేదవారి ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇళ్లు ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. రాబోయే 3 సం. లో పేదవారికి విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1000 కోట్ల నిధులు కేటాయించిన నర్సంపేట పై వరాల జల్లు కురిపించడం పై ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన శాసనసభ్యులు నియోజక వర్గానికి నాణ్యమైన విద్యను వైద్యాన్ని అందించడానికి రూ.200 కోట్ల వ్యయం తో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్, తో పాటు రూ.154 కోట్ల తో మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేయడం జరిగిందని కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారుమహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి అనేక రకాల అటు పాట్లను ఎదుర్కొని ఈ స్థాయి కి చేరుకున్నారని ఇందిరమ్మ రాజ్య స్థాపనకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మరో 15 సం.లు ముఖ్యమంత్రి అధికారం లో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారుబహిరంగ సభ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య మంత్రి సలహా దారు వేం నరేందర్ రెడ్డి లు హైదరాబాద్ కు హెలికాప్టర్ లో బయలు దేరి వెళ్ళేందుకు సాయంత్రం 5:25 లకు హెలిప్యాడ్ కు చేరుకోగా మంత్రులు ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు.

## చిత్రపురి అక్రమార్కుల చిట్టా సిద్ధం

చిత్రపురి కాలనీ: చిత్రపురి కాలనీ అక్రమాల కేసు విచారణ పూర్తయింది. చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీలో వివిధ పదవీ బాధ్యతల్లో ఉన్నవారితోపాటు పలువురు సభ్యులు నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు విచారణ కమిటీ తేల్చింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికను రిపోర్టు ఆధారంగా ప్రభుత్వానికి సమర్పించిన మంది చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారుచిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీ కొమర వెంకటేశ్ (మాజీ అధ్యక్షుడు), అనిల్‌కుమార్ వల్లభనేని (మాజీ అధ్యక్షుడు), క ృష?మోహన్ (మాజీ సెక్రటరీ), పరుచూరి వెంకటేశ్వరరావు (మాజీ ట్రెజరర్)లతోపాటు ఎంసీ మెంబర్లు తమ్మారెడ్డి భరద్వాజ, కే రాజేశ్వరరావు, దేవినేని బ్రహ్మానందరావు, చంద్ర మధు, కే ఉదయభాస్కర్, జే రామయ్య, కాదంబరి కిరణ్, వినోద్ బాల, ఏ మహానందరెడ్డి, రఘు బత్తుల, ప్రవీణ్‌కుమార్ యాదవ్‌ల పేర్లు ప్రభుత్వానికి అందిన నివేదికలో ఉన్నట్లు సమాచారం.

## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం

మొదటి పేజి తరువాయి


తెలిపారు. ఎన్ కౌంటర్ లో హిడ్మా చనిపోయారని కట్టుకథ ప్రచారం చేశారని వికల్ప్ వివరించారు. హిడ్మా హత్యకు కలప వ్యాపారి, బిల్డర్, ఐటీడీఏ కాంట్రాక్టరే కారణమని వికల్ప్ ఆరోపించారు. హిడ్మా, శంకర్ ఎన్ కౌంటర్లపై విచారణ జరిపించాలని వికల్ప్ డిమాండ్ చేశారు. మనీశ్ కుంజాం, సోని చేసిన తప్పుడు ఆరోపణలను వికల్ప్ ఖండించారు.అరెస్టైన వారిలో కామ్రేడ్ దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి లేరని స్పష్టం చేశారు. పోలీసులతో దేవ్ జీ, రాజిరెడ్డి ఎలాంటి ఒప్పందం కురుర్చుకోలేదని తెలిపారు. హిడ్మా ఎన్ కౌంటర్ కు దేవ్ జీ కారణమని మాజీ ఎమ్మెల్యే మనీశ్ కుంజా(ఆరోపించడం కుట్రే అన్నారు. విజయవాడలో అరెస్టైన కామ్రేడ్లకు న్యాయసహాయం అందించాలని వికల్ప్ కోరారు. ప్రజాపక్ష న్యాయవాదులు, హక్కుల కార్యకర్తలు వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. హిడ్మా సహా 13 మందిని పట్టుకుని హత్య చేశారు. హత్యలను కప్పిపుచ్చుకునేందుకే మారేడుమిల్లి రంపచోడవరం ఎన్ కౌంటర్లు అంటూ కట్టుకథ అల్లారని తెలిపారు. హిడ్మా హత్య ఏపీ పోలీసులు ఆపరేషన్ కాదు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ ఆపరేషన్ అన్నారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌కు ప్రతీకారం తీర్చుకుంటామని వికల్ప్ లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలి

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలి**

**డ్వాక్రా మహిళల పేరు మీద అప్పు తీసుకొని ఇందిరమ్మ పేరుతో చీరలు పంపిణీ చేయడం హాస్యాస్పదం**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 05,తరంగాలు :కాంగ్రెస్ ప్రభుత్వ నైజాన్ని, మోసాలను ప్రజలందరూ అర్థం చేసుకొని బీసీలను,రైతులను, మహిళలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.శుక్రవారం మండలంలోని చెన్నారం, కాషాగూడెం, ఉప్పరపల్లి,కాట్ర్యల, ఆర్డి తండా, అంబేద్కర్ నగర్, బండౌతపురం,దమ్మన్నపేట, రామవరం,ల్యాబర్తి, వెంకట్రావు పల్లె, ఇల్లంద గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మాజీమంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు విస్త ృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలపై నిప్పులు చెరిగారు. పజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.రుణమాఫీ, తులం బంగారం, స్కూటీలు, నిరుద్యోగ భ ృతి వంటి హామీలు ఇచ్చి కాంగ్రెస్ నేతలు ప్రజలను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగకు చీరలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలప్పుడు చీరలు అందిస్తున్నదని ఎద్దేవా చేశాడు.అది కూడా డ్వాక్రా మహిళల పేరు మీద అప్పు తీసుకొని ఇందిరమ్మ పేరుతో చీరలు పంపిణీ చేయడం హాస్యాస్పద మన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మళ్లీ కెసిఆర్ సీఎం అవుతారని, మీ దయాన్న ఎమ్మెల్యే, మంత్రి అవుతాడని, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, అందర్నీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి,మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ గోపాలరావు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,సర్పంచ్,వార్డు నెంబర్ అభ్యర్థులు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ పక్కగా జరగాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



చెన్నారవుపేట,5 డిసెంబర్, తరంగాలు: నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, కలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారదసూచించారు. గ్రామ పంచాయతి మూడవ విడత ఎన్నికలకు సంబంధించి నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని చెన్నారవుపేట మండల కేంద్రంలో, నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామ పంచాయతీలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్



వరంగల్ ప్రతినిధి,5 డిసెంబర్, తరంగాలు: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల) ను జిల్లా కలెక్టర్‌స్నేహ శబరిష్ ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారకంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఈ తనిఖీలో ఆర్డీఓ రాథోడ్ రమేష్,ఎన్నికల పర్యవేక్షకులు జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ వి శ్రీనివాస్, శ్యామ్ సుందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

**సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం**

## పలికిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 05,తరంగాలు : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలు మరియు పలు అభివ ృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి

**కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలిసిన**

## ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి సత్య శ్రీ



హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 05,తరంగాలు: సాయిధ దళాల పతాక దినోత్సవం -2025 వేడుకల సందర్భంగా కలెక్టరేట్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను శుక్రవారం ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి సత్య శ్రీ, కార్యాలయ ఉద్యోగులు, ఎన్సిసి కెడెట్లు శుక్రవారం కలిశారు. ఎన్సిసి క్యాడేట్స్ ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు అంకితమైన సైనికుల కుటుంబాల సహాయానికి ఈసారి ఎక్కువ మొత్తంలో విరాళాలు సేకరించి సహకరించాలని, శత్రు దేశాల నుండి మన దేశాన్ని రక్షిస్తున్నటువంటి మన సైనికులకు ఎంత విరాళాలు ఇచ్చిన తక్కువేననిఎర్కొన్నారు.తర్వాత ఎన్ సి సీ కేడేట్లు ఐదు జట్లుగా విడిపోయి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, జన సందోహ మార్గాల్లో వ్యాపార సంస్థలలో దుకాణాలలో ప్రయాణికులకు విరివిగా స్టిక్కర్లను వారి యొక్క చొక్కాలకు అతికించి విరాళాలు సేకరించారుఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి ఎస్ సత్య శ్రీ, కార్యాలయ సిబ్బంది మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# బంధం చారిత్రకం!

మొదటి పేజి తరువాయి

ఇరు దేశాలు అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకున్నాయి. 2025 నాటికి పరస్పర పెట్టుబడులను 50 బిలియన్ డాలర్లకు, 2030 నాటికి వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా యురేషియన్ ఎకనామిక్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) వీలైనంత త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయ న తెలిపారు. ఈ దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భారత్-రష్యా మధ్య వాణిజ్య సం బంధాలకు ఒక స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని భావిస్తున్నామని తెలిపారు.

ఇంధనం నుంచి ఎరువుల వరకు..

అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థకు నిరంతరాయంగా ఇంధనాన్ని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ హామీ ఇచ్చారు.భారత్- రష్యా ల మధ్య రవాణా అనుసంధానం పెంచడం మా లక్ష్యం.. మేకిన్ ఇండియాకు మా మ ద్దతు ఉంటుందని పుతిన్ భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఎరువుల రంగంలో ఒక పెద్ద ముందడుగు పడింది. రష్యాకు చెందిన ప్రముఖ సంస్థ 'యురాల్కెమ్'తో భారతీయ కంపెనీలు కలిసి రష్యాలో ఒక యూరియా ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి.ఇది ద్వైపాక్షిక పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన పరి ణామం. దీనివల్ల భారత రైతాంగానికి ఎరువుల సరఫరా మెరుగుపడనుంది. వీటితో పాటు ఆహార భద్రత, నౌకాయాన శిక్షణ, వైద్యం, వినియోగదారుల రక్షణ, పోర్టులు, షిప్పింగ్ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు కూడా ఒప్పందాలు జరిగా యిఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండరడ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ), రష్యాకు చెందిన వినియోగదారుల రక్షణ సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ఇరు దేశాల మధ్య ఆహార ఉత్పత్తుల వాణిజ్యానికి మరింత ఊ తమిస్తుంది. అదే విధంగా ఉగ్రవాదంపై ఉ మ్మడి పోరాటం చేసి శాంతి స్థాపనకు కలిసి పనిచేసేందుకు అంగీకారం తెలుపుకున్నారు.భారత్‌కు రష్యా మిత్రదేశం : మో

భారత్‌కు నిజమైన మిత్రదేశం రష్యా అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఏ కష్టం వచ్చిన ముందు కాల్ వచ్చేది మాస్కో నుంచేనని తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైన నాటి నుంచి పుతిన్ అసలైన స్నేహితుడిలా అక్కడి విషయాలను ఎప్పటికప్పుడు తనతో పంచుకున్నారని ప్రధాని ప్రశంసించారు. ఈ నమ్మకమే అసలైన బలమని వ్యాఖ్యానించారు. శాంతిస్థాపనతోనే దేశాలు పురోగమిస్తాయని తెలిపారు.భారత్-రష్యాలు కలిసికట్టుగా ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిస్తాయని అన్నారు. ఇప్పటివరకూ చేసిన ప్రయత్నాలతో ప్రపం చం మళ్లీ శాంతివైపు మళ్లుతుందన్న నమ్మ కం తనకు ఉందన్నారు. భారత్-రష్యా దౌత్యబం ధం వెనుకున్న దార్శనికత కూడా గొప్పదని ప్రధాని మోదీ ప్రశంసించారు. ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను ప్ర పంచం అధిగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, రష్యాలు కలిసికట్టుగా మరి న్ని ఉన్న త శిఖరాలు చేరుకునే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారుభారత్ ప్రస్తుతం తటస్థ వైఖరి కాదని, తాము శాంతిసౌభాగ్యాల పక్షాన ఉంటామని తెలిపారు. అం తర్జాతీయంగానూ సహకారాన్ని విస్తరిస్తూ, భారత్ నేతృత్వంలో ఏర్పాటైన 'ఇంట ర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్' ఫ్రేమ్వర్క్ ఒప్పందంలో చేరేందుకు రష్యా అంగీకరించిందిఇది పర్యావరణ పరిరక్షణలో ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనం. మొ త్తంగా ఈ భేటీ, కేవలం రక్షణ, ఇంధనం వంటి సంప్రదాయ రంగాలకే పరిమితం కా కుండా, ఆర్థిక, పారిశ్రామిక, పర్యావరణ రం గాల్లోనూ భారత్-రష్యా బంధాన్ని కొత్త శిఖరాలకు చేర్చేందుకు బలమైన పునాది వేసిం ది'. అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

పుతిన్‌కు అధికారిక స్వాగతం

తన పర్యటనలో భాగంగా పుతిన్ ముం దుగా శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. అక్కడ ఆయనకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ అధికారిక స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాల గౌరవ వందనాన్ని పుతిన్ స్వీకరించా రు. ఈ సందర్భంగా ఇరు దేశాల నేతలను పుతిన్‌కు మోదీ పరిచయం చేశారు.మహాత్ముడికి నివాళిఅక్కడ నుంచి రాజ్‌ఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. ఆయన రాజ్‌ఘాట్‌ను సంద ర్శించి జాతిపిత మహా త్మా గాంధీకి నివాళు లర్పించారు. గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పుతిన్ వెంట కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఉన్నారు. అనంతరం పుతిన్ అక్కడి సందర్శకుల పుస్తకంలో సం తకం చేశారు.చర్చలు ఫలవంతం.. ఆత్మీయతకు ధన్యవాదాల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో ముగిసిన రష్యా అధ్యక్షుడి పర్యటన పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రత్యేక విందుభారత ప్రతినిధులతో జరిపిన చర్చలు చాలా ఫలవంతంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి. అంతకుముందు రోజు రాత్రి ప్రధాని మోదీ తన నివాసంలో ఇచ్చిన విం దులో ఏకాంతంగా సమావేశమ య్యాం. ఆ ఆత్మీయతకు నేను మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నా' అని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. శుక్రవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఇచ్చిన ప్రత్యేక విందుకు హాజరయ్యారఅనంతరం ఆయన నేరుగా విమనాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆయనకు వీ డ్కోలు పలికారు. దీంతో రష్యా అధ్యక్షుడి భారత్ రెండు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సహకారాన్ని, కీలక ప్రాజెక్టుల పురోగతిని తాము నిరంతరం పర్యవేక్షిస్తుంటామని ఈ సందర్భంగా ఆయన స్ప ష్టం చేశారు. అంతకుముందు పుతి న్ తాను బస చేసిన హోటల్లోని సి బ్బందితో ఫొటో దిగి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## ఫుట్బాల్ ఆటకు పునర్జీవం




వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 05,తరంగాలు : సీఎం రేవంత్ రెడ్డి క్రీడా సూర్తితో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రైసింగ్ విజన్ 2047 ఫుట్బాల్ ఆటకు పునర్జీవం పోశాడని వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒకప్పుడు 1958 నుండి 19 80 వరకు హైదరాబాద్ క్రీడాకారులు చాలామంది ఫుట్బాల్ ఆదారు.అనంతరంకనుమరుగవుతున్న ఫుట్బాల్ క్రీడకు పునర్జీవం పోయాలని మంచి సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి లియోమెసి ప్రపంచ క్రీడాకారులని ఈనెల 13 న హైదరాబాద్ రావడం భారతదేశ ప్రముఖులను ఈ కార్యక్రమా నికి ఆహ్వానించడం ప్రపంచ పెట్టుబడిదారులు తెలంగాణలో పెట్టాలని 2047 గ్లోబల్ సమ్మేట్ తో తెలంగాణకు నూతన అవకాశాలు ద్వారాలు తెరిచిన రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అంతర్జాతీయ వేదిక పై నిలిపే దిశగా కీలక నిర?యాలు తీసుకుంటున్నారని అన్నారు.అభివ ృద్ధి పెట్టుబడులు ఇన్నోవేషన్ ప్రతి రంగాలలో గేమ్ చేంజర్ గా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శ పోలేపాక ప్రసాద్ జేరా?న్, బొల్లం మధు, సోలా విజయ్, ఎర్రకోట రామచందర్, మాగంటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఐనవోలు మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు**

**బిఆర్ఎస్,బీజేపీ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు**

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 05,తరంగాలు : స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత, కొత్త అనే విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివ ృద్ధికి బలమైన నాయకత్వం అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే



కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు.హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని ఉడుతగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు జన్నపురెడ్డి దేవిక - నరోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి లతో పాటు కార్యకర్తలు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే నాగరాజుకు పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి కోసం తమవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే , కాంగ్రెస్ పాలనలో సంక్షేమం %--% అభివ ృద్ధి సమర్థవంతంగా అమలు అవుతున్నాయి అని ప్రజలకు వివరించారు. గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ



పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, జిల్లా జేబీఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ మండల నాయకులు రాకేష్ రెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు బరిగెల ఆరోగ్యం, వెంకటయ్య గ్రామ యూత్ అధ్యక్షుడు రాము, కుమార్, లక్ష్మయ్య, కిరణ్, సంపత్ తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు పనిచేయాలి

నల్గొండ ఆర్సీ, డిసెంబర్ 5,తరంగాలు: ప్రతి పేద విద్యార్థి ఉపకార వేతనం పొందేలా అధికారులు మానవతా ద ృక్పథంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆమె మండల విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులతో పాఠశాల విద్యార్థుల స్కాలర్షిప్ ల మంజూరు పై సమీక్ష నిర్వహించారు.వచ్చే శుక్రవారం నాటికి జిల్లాలో స్కాలర్షిప్ ల దరఖాస్తులు 30 శాతం దాటాలని ఆమె లక్ష్యాన్ని విధించారు. ఇందుకు ఎంఈఓ లు అంకితభావంతో పనిచేయాల్సిందిగా కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ ద ృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కులం ధ్రువపత్రం విషయంలో తహసిల్దార్లు జాప్యం లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించారు. బ్యాంక్ అధికారులు బ్యాంక్ అకౌంట్ ప్రారంభించే విషయంలో పూర్తి సహకారం అందించాలని, విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ లను గ్రీన్ ఛానల్ ద్వారా జారీ చేసే విధంగా చర్యలు



తీసుకోవాలని ఎల్ డి ఎం శ్రామిక్ ను ఆదేశించారు. ప్రత్యేకించి స్కాలర్షిప్ల కోసం ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ గ్రూపులో సమస్యలను పోస్ట్ చేయాలని చెప్పారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఎంతోమంది పేదవారు, కుటుంబం లో తల్లి లేదా తండ్రి లేని వారు స్కాలర్షిప్ల కోసం దరఖాస్తు చేసుకొంటున్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులు మానవతా దృక్పథంతో ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చేలా పనిచే యాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ, ఎల్డీఎం శ్రామిక్, మండల విద్యాశాఖ అధికారులు ,సంక్షేమ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు



## తహసిల్దార్ లూథర్ విల్సన్ ముందు బైండవర్ చేసిన అభ్యర్థులు.

**కూచిపూడి ఎస్సై జగదీష్ పర్యవేక్షణలో చర్యలు.**



పాలేరు ఆర్సీ.05 డిసెంబర్ (తరంగాలు)తిరుమలాయ పాలెం మండల ప్రాంతంలో జరుగుతున్న ఎలక్షన్ నేపథ్యంలో పోటీ చేస్తున్న అభ్యర్థులను తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు బైండవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ పాల్గొని చట్టం సమాచారాన్ని అభ్యర్థులకు వివరించారు.ఎన్నికల సందరరేగా ఎటువంటి ఘర్షణలు, ఉద్రిక్తతలు, చట్టవ్యతిరేక చర్యలు చోటు చేసుకోకుండా చూడాలని తహసిల్దార్ లూథర్ విల్సన్ హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.అభ్యర్థుల ప్రతి ఒక్కరి కార్యకలాపాలపై పోలీసులు నిఘా ఉంచుతారని, ప్రజలు శాంతి భద్రతలు కాపాడేందుకు సహకరించాలని అధికారులు కోరారు.

## మహిళా-శిశు అభ్యున్నతికి కేంద్ర పథకాల అమలు అత్యంత కీలకం

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



న్యూఢిల్లీ, డిసెంబర్ 05,తరంగాలు : మహిళల సాధికారత, బాలల సంక్షేమం, పోషణ, మహిళల రక్షణ సేవల అమలు రాష్ట్ర పురోగతికి కీలకమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఈ అంశాలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర మహిళా మరియు శిశు అభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చారు.బేటీ బచావో బేటీ పడావో (బీబీబీపి), మహిళా శక్తి కేంద్రం, అంగన్‌వాడీ%--%పోషణ 2.0, వన్ స్టాప్ సెంటర్లు, 181 హెల్ప్‌లైన్ వంటి కార్యక్రమాల అమలును శాఖ నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. బీబీబీపి పథకం వల్ల బాలికల విద్య, రక్షణ, నైపుణ్యాభివ ృద్ధిలో గణనీయ పురోగతి కనిపిస్తోందని చెప్పారు. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఈ పథకం అమలులో ఉందని పేర్కొన్నారు.2022లో నిలిపివేసిన మహిళా శక్తి పథకానికి బదులుగా 'మిషన్ శక్తి' అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో మహిళల భద్రత, రక్షణ, సాధికారతపై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వరంగల్ జిల్లా మహిళా అభివ ృద్ధి కేంద్రం ( డి హెచ్ ఈ డబ్ల్యు) అవగాహన కార్యక్రమాలు, పథకాల ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. అంగన్‌వాడ %--%పోషణ 2.0 ద్వారా పిల్లల పోషణ, ప్రీ-స్కూల్ విద్య, మౌలిక సదుపాయాల పురోభివ ృద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో 35,769 అంగన్‌వాడీ సెంటర్లు శిశువుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలతో సిద్ధంగా ఉండడం వల్ల పోషకాహార లోపాలను సకాలంలో గుర్తించి చర్యలు తీసుకోవడం సాధ్యమవుతోందని చెప్పారు. మీల్స్, టేక్ హోమ్ రేషన్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వయోజన బాలికలకు జీవచక్ర విధానంలో పోషకాహారం అందుతున్నట్లు వివరించారు. మహిళలపై హింస నివారణలో వన్ స్టాప్ సెంటర్ల (ఓఎస్సీ) పాత్ర ముఖ్యమని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 36 ఓఎస్సి లు 2015 నుంచి 77,858 మహిళలకు వైద్య, చట్టపర, మానసిక సహాయం వంటి సేవలు అందించాయని చెప్పారు. 181 మహిళా హెల్ప్‌లైన్ ఎర్స్ %--%112తో అనుసంధానమై 76,444 కేసుల్లో స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ సందరరేగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ఈ పథకాలు వరంగల్ సహా గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగంగా అమలు కావాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం తగ్గడం, లింగ వివక్ష తగ్గించే దిశగా ఇవి మరింత ప్రభావవంతంగా పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు

## ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకం

**గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు**




హనుమకొండ ప్రతినిధి, 5 డిసెంబర్, తరంగాలు: ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర ఎంతో కీలకమని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివ కుమార్ నాయుడు అన్నారు.పంచాయతీ ఎలక్షన్స్ లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడమైనది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హనంకొండ జిల్లా సాధారణ పరిశీలకులు సీనియర్ ఐఏఎస్ అధికారి శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సాధారణ పరిశీలకులు ఎలక్షన్ కమిషన్కు కన్నుల వంటి వారు అని , వీరి ద్వారానే ఎలక్షన్ కమిషన్ ఎన్నికల ప్రక్రియను చూస్తుందని తెలిపారు. సాధారణ పరిశీలకులు సూక్ష్మ పరిశీలకుల ద్వారానే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని తెలిపారు. అందువల్ల సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల రోజు తగు జాగ్రత్తలతో ఉండి, ఎన్నికల ప్రక్రియలో జరిగే ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరుగేలా పరిశీలించాలని, వాటికి సంబంధించిన రిపోర్టులను తయారు చేయాలని, అదేవిధంగా ఓట్ల లెక్కింపు కార్యక్రమం, ఉపసర్పంచ్ ఎన్నిక మొదలగునవి ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం జరిగేలా పరిశీలించాలని, వాటికి తగు నివేదికలను సాధారణ పరిశీలకులకు అందించాలని, ఒకవేళ ఎక్కడైనా ఎన్నికల ప్రక్రియలో నిబంధనలను పాటించకపోవడం లేదా ఏవైనా అవాంతరాలు ఏర్పడినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే సాధారణ పరిశీలకుల ద ృష్టికి తీసుకురావాలని తెలిపారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి, 70 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడమైనదని తెలిపారు. వీరు మూడు దశలలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తమ తమ విధులను నిర్వర్తించి సరిగా రిపోర్టును అందజేయాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, మాస్టర్ ట్రేట్కనర్స్ సుధాకర్ రెడ్డి ,రవి, శ్రీనివాస్ స్వామి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్రూం ఇళ్లు అక్రమంగా ఆక్రమించిన నాయకులకు జ్యుడీషియల్ రిమాండ్.



తొర్రూరు డిసెంబర్ 5 తరంగాలు... తొర్రూరు పట్టణంలోని గోపాలగిరి రోడ్డులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా ఆక్రమించుకొని నిరుపేదలను తప్పుదోవ పట్టిస్తున్న సిపిఎం పార్టీ నాయకులైన కొమ్మనబోయిన యాకయ్య మరియు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా.. మెజిస్ట్రేట్ సిపిఎం పార్టీ నాయకులకు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా.. నిందితులను,మహబూబాబాద్ సబ్ జైల్ కు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా త్వరలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అక్రమంగా ఆక్రమించిన మిగిలిన వారినికూడా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది అని తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి ఉపేందర్ తెలిపినారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించాలి

**కొత్తపల్లి,ల్యాబర్తి, వెంకట్రావుపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్**



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 05,తరంగాలు : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్ అన్నారు.శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి,ల్యాబర్తి, వెంకట్రావుపల్లి గ్రామాలలో ఆమె ఇంటింటికి తిరుగుతూ విస్త ృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మరుపట్ల అరుణ సాయికుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్నట్లు తెలిపారు. అధికార పార్టీతోనే అభివ ృద్ధి సాధ్యమని అన్నారు. పేదల అభివ ృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు.పేదలకు తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసిన ఘనత రేవంత్ సర్కార్ ది అన్నారు. 10 ఏళ్లలో పేద ప్రజలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ మహిళా ధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాసేవే మా ధ్యేయం గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

### -గ్రామ ప్రజలే నా దేవుళ్ళు- అధికార పార్టీకి ఓటేద్దాం గ్రామ అభివృద్ధి కి బాటలు వేద్దాం కాట్రపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 05, తరంగాలు:శుక్రవారం కాట్రపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి :: పాల్వాయి వెంకట్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని గడపగడప తిరుగుతూ ఆడబిడ్డలను గ్రామ ప్రజలను ఓటు అడుగుతూ కాట్రపల్లి గ్రామ ప్రజల కోసం నా వంతు బాధ్యతగా పార్టీలకు అతీతంగా అధికార పార్టీ ప్రభుత్వ పెద్దలు ఎమ్మెల్యే ఎంపీ ప్రభుత్వ, పెద్దలు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సహకారంతో కాట్రపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి మార్గం చూపుతూ, సాధ్యమైనంతవరకు అందరిని కలుపుకుంటూ గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానంటూ కాట్రపల్లి గ్రామ ప్రజల కోసం నీతి న్యాయం ధర్మం కోసం, కట్టుబడి ఉంటూ న్యాయ పరిపాలన అందిస్తూ ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు డబ్బుకు ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తూ ప్రజాసేవకుడిగా మీ అందరితో కలిసి గ్రామ అభివ ృద్ధికి ముందుంటానని హామీ ఇస్తూప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు వారి సొంత ఇంటి కలలు నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లను, పార్టీలకు అతీతంగా మంజూరు, చేయిస్తూ ప్రభుత్వము అమలు చేస్తున్న



ప్రతి నిరుపేద వాడికి సన్నబియ్యం కార్యక్రమం తో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి నా వంతు బాధ్యతగా, ప్రజాసేవ చేస్తూ ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇస్తూ.సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి,ఫుట్ బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి సర్పంచి అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించవలసిందిగా మనవి..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పెద్దలు మహిళలు యువకులు, విద్యావంతులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని ఇంటింటి ప్రచారం చేశారు

---

## పోలీసుల తనిఖీల్లో భారీగా మద్యం పట్టివేత..


పాలేరు ఆర్సీ,05 డిసెంబర్ ( తరంగాలు) : ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా కూసుమంచి మండలంలో పోలీసులు శుక్రవారం చేపట్టిన తనిఖీల్లో భారీఎత్తున మద్యం స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. వివరాల్లోకి వెళితే..ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో మూడు వేర్వేరు సంఘటనలలో భారీగా అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కేసునమోదు చేశామన్నారు. కేసు నం.354/2025లో సోనియా నగర్, ఖమ్మం రోడ్ వద్ద కసాని ఎల్లయ్య అనే వ్యక్తిని యూనికార్న్ బైక్‌పై అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకుని అతడి వద్ద నుంచి 40 బాటిళ్లు (7 లీటర్లు 200 మి.లీ) విలువ రూ.7,920 స్వాధీనం చేసుకున్నాం. కేసు నం.355/2025లో గంగాబండ తాండ హైవే ఫ్లైఓవర్ వద్ద కోట్ల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని హెూండా షైన్ బైక్‌పై మద్యం అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని 80 బాటిళ్లు (14 లీటర్లు 400 మి.లీ) విలువ రూ.15,840 స్వాధీనం చేయగా, కేసు నం.356/2025లో హెచ్పీ పెట్రోల్ బంక్ సమీపంలో భుక్య పవన్ కుమార్ అనే వ్యక్తిని కారులో మద్యం, బీర్‌ను ఐదు అట్టా బాక్సుల్లో తరలిస్తూ ఉండగా పట్టుకుని 162 బాటిళ్లు మొత్తం 37 లీటర్లు 620 మి.లీ విలువ రూ.31,437 స్వాధీనం చేసుకొని వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మూడు కేసులలో మొత్తం 282 బాటిళ్లు, 59 లీటర్లు 220 మి.లీ అక్రమ మద్యం విలువ రూ.55,197 స్వాధీనం చేయబడగా, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న సమయంలో అక్రమ మద్యం రవాణా, విక్రయాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రజలు ఇటువంటి అక్రమాలకు సహకరించకుండా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

### కూనూర్ పాఠశాల విద్యార్థులకు
## జ్ఞానదాయిని నాగార్జునసాగర్ యాత్ర



జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 5,(తరంగాలు):పి ఎం శ్రీ స్కీమ్ క్రింద కునూర్ పాఠశాల 6 నుండి 10 తరగతుల విద్యార్థులకు డిసెంబర్ 4న విజ్ఞాన యాత్ర మంచి అనుభవం లాగా సాగింది. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు బుద్ధవనం, నాగార్జునసాగర్ డ్యామ్, ఇతర చారిత్రక ప్రదేశాలను సందర్శించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వాజ్, ఉపాధ్యాయులు, 181 మంది విద్యార్థులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ యాత్ర విద్యార్థులకు విజ్ఞానదాయకంగా మారినందుకు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేశారు.

### ఎమ్మెల్యే కడియంను కలిసిన 13వ వార్డు సభ్యులు



జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 5,(తరంగాలు ): మండల కేంద్రం లోని 13 వార్డ్ ఏకగ్రీవం ప్రజాస్వామ్యానికి చిరునామా అని తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన 13 వార్డ్ సభ్యురాలు ఇల్లందుల రాధిక-ఎల్ల స్వామి ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడు తూగ్రామపంచాయతీలు 13 వార్డ్ ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు, ప్రజల నమ్మకానికి నిదర్శనం. 13 వార్డ్ సమగ్ర అభివ ృద్ధి కోసం నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.వారి తో పాటుజఫర్గడ్ 2 మాజీ ఎంపీటీసీ ఇల్లందుల స్రవంతి మొగిలి మండల కాంగ్రెస్ నాయకులు పట్టపులి విజయ్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్ పాల్గొన్నారు

## అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 5,(తరంగాలు)శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు 69వ బోధిసత్వ డా"బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభలు గ్రామ గ్రామాన మండల హెడ్ కోర్టులలో మైకులు లేకుండా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలతో అలంకరించి వారి వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉంటుందని మండల సాయి కార్యకర్తలకు జిల్లా సాయి కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధు, పాక ఎల్లయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబెద్కర్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి యాడాల రవీందర్,జగపతి హనుమకొండ జిల్లా ప్రచార కార్యదర్శి మేకల ప్రవీణ్,జిల్లా సాంస్క ృతిక కార్యదర్శి కళా వెంకట్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశా

## మర్రి తండాలో ఇంటింటి ప్రచారం



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.05, తరంగాలు:కేసముద్రం మండలంలోని మర్రి తండా గ్రామ పంచాయితీ పరిధిలో మర్రి తండా, గోప్య తండా, చెరువు ముందు తండాల లో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గత 12 సంవత్సరాలుగా పార్టీకి చేసిన వ్యక్తి వంకుడోత్ తేజునాయక్ సర్పంచ్ అభ్యర్థి లేడీస్ పర్సు గుర్తుకే మన ఓటు వేయాలని తమ బ ృందాలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను స్వయంగా కలిసి స్థానిక సమస్యలు, పరిష్కారాలకు తాము క ృషి చేస్తామని అభ్యర్థి హామీ ఇచ్చారు. మూడు తండాల లో అభివ ృద్ధి, తాగునీటి సమస్యలు, రహదారుల బాగోతం వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి పెడతామని పేర్కొన్నారు.ప్రచారంలో కార్యకర్తలు, స్థానిక పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల స్పందన తమకు ఉత్సాహాన్నిచ్చిందని అభ్యర్థి అన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి..

### మార్తినేని పాపారావు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు.



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్. 05, తరంగాలు:శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం తాడబోయిన శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించడం అయినది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేసముద్రం ,ఇనుగుర్తి మండలాల్లోని సిపిఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న సభ్యులను గెలిపించుకోవాలన్నారు. ఎందుకంటే గ్రామ అభివ ృద్ధిలో ప్రశ్నించే తత్వం ఉన్న కమ్యూనిస్టు నాయకులు ఉండాలన్నారు. కాబట్టి కార్మికులు, ప్రజలు, మేధావులు, కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు, పార్టీ నాయకులు రాబోయే రోజులలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడే ఎర్రజెండా సిపిఎం పార్టీ సభ్యులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మండల కమిటీ సభ్యులు మొడెం వెంకటేశ్వర్లు జల్లే జయరాజు కావటి నరసయ్య అల్పుగొండ సావిత్ర జాటోత్ వెంకన్న సోమవారపు ఎల్లయ్య గ్రామ శాఖ కార్యదర్శులు ముద్రకోల శ్రీను ఎస్కే అమీర్ మరియు శెట్టే బోయిన యాకయ్య తులసి మొగ్గ శేఖర్ తోట యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని బాల్య వివాహ రహితంగా మార్చుదాం..




పాలేరు ఆర్సీ,05 డిసెంబర్ ( తరంగాలు) : కూసుమంచి మండలాన్ని బాల్యవివాహ రహితంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల నందు శుక్రవారం బాల్యవివాహాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలను 2030 కల్లా జిల్లాలో పూర్తిగా నిర్మూలించడానికి గత రెండున్నర సంవత్సరాలుగా సంబంధిత ప్రభుత్వ శాఖల సహకారంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ ముక్త్ భారత్ లో భాగంగా వందరోజుల ప్రచార కార్యక్రమాన్ని గురువారం కేంద్ర స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మంత్రి అన్నపూరా?దేవి విజ్ఞాన్ భవన్ ఢిల్లీ నందు ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలు అనేవి బాలికల విద్య ఆరోగ్యం, జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని కావున వివాహం చేసే ముందు తల్లిదండ్రులు ఆలోచించాలన్నారు. బాల్ వివాహం చేయడం వల్ల నూరుశాతం నష్టాలు తప్ప ఎటువంటి లాభం లేదని పేర్కొన్నారు. వందరోజుల ప్రచార ఉద్యమంలో ప్రజలు, ప్రభుత్వ అధికారు లు, యువత ఇలా ప్రతి ఒక్కరు సహకరించాలని తద్వారా బాల్య వివాహాలు లేని ఖమ్మం జిల్లాను 2030 లోపే చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం బాలబాలికల తోటి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ టీమ్ మెంబర్ భాస్కర్ కేజీబీవీ ప్రత్యేక అధికారిని అజిత, ఉపాధ్యాయులు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సోమలింగం యాదవ్, రమ్య, నరసింహారావు, కళ్యాణి, శ్యామ్, స్నేహలత, విజయ్, పశుపతి, ప ృధ్వీ, సతీష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రచార ర్యాలీతోనే అన్నేబోయిన
## బిక్షపతి గెలుపు తథ్యమయింది




జఫర్గడ్ ప్రతినిధి డిసెంబర్ 5,(తరంగాలు): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నేబోయిన బిక్షపతి గారి అభ్యర్థిత్వానికి మద్దతుగా ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీ లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూ జఫర్గడ్ మేజర్ గ్రామ పంచాయతీ అభివ ృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ ప్రజల ఆశీర్వాదం ఉంది. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, మౌలిక వసతులు, పేదల సంక్షేమం వంటి అంశాల్లో కాంగ్రెస్ పాలనలోనే వేగవంతమైన అభివ ృద్ధి జరుగుతుంది.అన్నేబోయిన బిక్షపతి ప్రజల మధ్యే పెరిగిన నాయకుడు. గ్రామ సమస్యలను దగ్గర నుంచి చూసి, పరిష్కరించే పట్టుదల ఉన్న వ్యక్తి. నిజాయితీ, సేవాభావంతో గ్రామ అభివ ృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ మీ ముందుకు తీసుకొచ్చింది.గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి అందాలంటే గ్రామ స్థాయిలో బలమైన నాయకత్వం అవసరం ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో అన్నేబోయిన బిక్షపతిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ఇవ్వాలని గ్రామ ప్రజలను హ ృదయపూర్వకంగా కోరుతున్నాను" అని అన్నారు.వారి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కురవి మండల
## నూతన ముస్లిం మైనారిటీ కమిటీ



మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 0 5, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం గ్రామ పెద్దలు, యువకులు మస్జిద్ అబూ తల్హా లో సమావేశం జరిగింది.ఈ సమావేశ అధ్యక్షత అడ్వకేట్ సాదిక్ షేక్ (సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివ ృద్ధి మరియు న్యాయ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ వాహెద్, న్యూ జనరేషన్ కిడ్స్ స్కూల్ కరెస్పాండెంట్ అబ్దుల్ అజీమ్ ల పర్యవేక్షణలో జరిగింది.ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివ ృద్ధి,మత సామరస్యం,ప్రజాస్వామ్య వాదం,రాజ్యాంగవాదం, సామాజిక దురాచారాలు , ప్రజాసంక్షేమం లాంటి అంశాలపై రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా సేవ మరియు పోరాటం సాగించడానికి ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ ను ఏర్పాటు చేయడం జరిగింది.నూతన కమిటీ సభ్యులను పెద్దల ప్రతిపాదనలతో ఎన్నుకోవడం జరిగింది.కురవి మండలం ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడుగా షేక్ రహీం, ఉపాధ్యక్షులుగా షేక్ యూనుస్, షేక్ కమాల్ ఉద్దీన్, సయ్యద్ ఖాజా ప్రధాన కార్యదర్శి:మహమ్మద్ షా నవాజ్ సహాయ కార్యదర్శులు హాఫిజ్ షేక్ గఫార్,షేక్ ముస్తఫా కోశాధికారి షేక్ మెహ మూద్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా: షేక్ ఖాజా, మొయినుద్దీన్ షేక్ రషీద్ సయ్యద్ అఫ్జల్, షేక్ గయాస్, షేక్ ఇంతియాజ్, షేక్ ఉమర్ లను ఎన్నుకోవడం జరిగిందిత్వరలో నూతన కమిటీ ఆఫీస్ ఏర్పాటు తో పాటు,క్షేత్రస్థాయి లో పర్యటనలు చేస్తూ సిస్టమ్ లో భాగం అవుతూ సమస్యల పరిష్కారం హక్కుల సాధన కొరకు పని చేయడం జరుగుతుంది అని అడ్వకేట్ సాదిక్ షేక్ తెలిపారు.

# గ్రామాలలో గులాబీ జెండా ఎగురాలే..



**చల్లా ధర్మారెడ్డి..**
**పరకాల మండల సన్నాహక సమావేశంలో**
**కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన చల్లా..**

పరకాల డిసెంబర్ 05 తరంగాలు:పంచాయితీ ఎన్నికల్లో గ్రామగ్రామాన గులాబీ జెండా ఎగురాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పరకాల మండలం నాగారం గ్రామంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలంతా సమన్వయంతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలి. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిస్తేనే రెండేళ్లుగా ఆగిపోయిన అభివృద్ధి మళ్లీ పరుగులు పెడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను, 420 బోగస్ హామీలను ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు తెలియచేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధికి ప్రజలకు గుర్తుచేయాలి. గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పనిచేశారన్నారు.గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందని, ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని, గ్రామాల్లో సెక్రటరీలు సైతం తప్పించుకొని తిరిగే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీలతోపాటు విద్య, వైద్యం, రోడ్లు దెబ్బతిన్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు బోనస్, మద్దతు ధర ఇవ్వకపోగా, కనీసం వడ్లు కొనే దిక్కులేదన్నారు. పింఛన్లు పెం చుతామని, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు లేవని.. ఇలా ప్రతి రంగా న్ని నిర్వీర్యం చేసిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే గ్రామాల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు చింతిరెడ్డి సాంబరెడ్డి,గురిజపల్లి ప్రకాష్ రావు, మునిగాల సురేందర్ రావు,గంట సమ్మిరెడ్డి, ఆముదాలపల్లి అశోక్, కోరే రమేష్, నడికుడ మండల సీనియర్ నాయకులు మేడిపల్లి శోభన్, సంగెం మాజీ ఎంపీపీ దొణికెల మల్లయ్య, మండల యూత్ నాయకులు, పది గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్ అభ్యర్థులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచే దెవరో...? గెలిచే దెవరో..?

**ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్న రెబల్స్..**
**నేడు ఉపసంహరణలకు అవకాశం..**
**ఢీ అంటే ఢీ అంటున్న పోటీదారులు.**
**తలల పట్టుకుంటున్న పార్టీల నాయకులు.**
**కొలిక్కిరాని సంప్రదింపులు..**

పాలేరు ఆర్సీ, 05డిసెంబర్ ( తరంగాలు) : పంచాయతీలలో రాజకీయం రసవత్తరంగా మారింది. కూసుమంచి మండలంలోని 41 పంచాయతీలలో ఒక్క లాల్ సింగ్ తండా తప్ప మిగతా అన్నిచోట్ల అభ్యర్థులు అధికార, ప్రతిపక్షపార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నాయకులు కేటాయించిన వ్యక్తులే కాక, రెబల్ అభ్యర్థులు ఇద్దరుకంటే ఎక్కువమందే నామినేషన్లు వేసి సవాల్ విసురుతున్నారు. బుధ, గురువారాలలో మండలంలోని అన్ని రాజకీయపార్టీ నాయకులు రెబల్ వేసిన అభ్యర్థులను బుజ్జగించే ప్రయత్నాలు చాలా చోట్ల ఫలించలేదు. నేడు (శనివారం) నామినేషన్ ఉపసంహరణకు ఆఖరు తేదీ కావడంతో నాయకులు రెబల్ అభ్యర్థులను క్యాంపులు, సమావేశాలు, అభిప్రాయ సేకరణలతో హడావుడి చేస్తున్నట్లు సమాచారం. ఎట్టకేలకు మండలంలో లాల్ సింగ్ తండా తప్ప మిగతా ఏ గ్రామంలో ఏకగ్రీవం అయ్యే అవకాశం కనిపించడం లేదు.. ఒకవేళ అయితే నాయకుల శ్రమ ఫలించినట్లేననే వాదనలు వినిపిస్తున్నాయి. కానీ అభ్యర్థులు మాత్రం ససేమిరా అంటున్నట్లు, సంతంత్రంగా గెలిచి తీరుతామని, గెలిచిన తరువాతే పార్టీ కార్యాలయాల మెట్లు ఎక్కుతాం అని శపథం చేస్తున్నాట్లు వినికిడి. మా బలం ఏంటో నిరూపించుకుంటాం..అంతే కానీ మమ్ముల్ని బుజ్జగించి పక్కకు కూర్చోబెట్టమాకండి అని నాయకులకు సమాధానం చెబుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా సమయం 24గంటలే ఉందికాబట్టి నాయకుల సంప్రదింపులు ఎంతవరకు పనిచేస్తాయో కొన్ని గంటల్లో తేలనుంది.



# నిఘాశ్రద్ధ ఏది?

**రైతాంగానికి జరుగుతున్న తీవ్రనష్టం**
**ఇంటర్‌స్టేట్ చెక్‌పోస్టులున్నా**
**ఆగని వరిధాన్యం అక్రమ దందా**

హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 15 చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అక్రమంగా ధాన్యం రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల నిర్లక్ష్యం రాష్ట్ర రైతన్న పాలిట శాపంగా మారుతోంది. ఇతర రాష్ట్రా ల నుంచి ధాన్యం తరలి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో యథేచ్ఛగా అక్రమ ధాన్యం దందా కొనసాగుతోందిఒకటి, రెండుసార్లు అక్రమంగా వస్తున్న వరిధాన్యం లారీలను పట్టుకున్నప్పటికీ.. ముడుపుల బాగోతంతో చాలావరకు చూసీ చూడనట్లుగానే వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ధాన్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సివిల్ సప్లయ్ శాఖ రాష్ట్రంలోని 17 జిల్లాలలో 56 ఇంటర్నల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాలతో పాటు ఆకస్మిక తనీఖిలుంటాయని చెప్పినా.. ఆచరణ లేదనే విమర్శలు ఉన్నాయి. వానాకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 159.15 లక్ష ల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.ఈ ధాన్యంలో 75 లక్షల టన్నులను ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా సేకరించనున్నట్లు ప్రకటించింది. అందులోనూ 53 లక్షల టన్నులకు ఎఫ్‌సీఐ ద్వారా మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,369 చొప్పున మద్దతు ధరకు కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా మరో రూ.500 బోనస్ రూపంలో అందిస్తుంది.రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వల్ల దిగుబడి తగ్గింది. రాష్ట్రంలోని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు తగ్గిపోయాయి. దీంతో తెలంగాణకు చెందిన మిల్లర్లు, వ్యాపారుల కన్ను పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కరా?టక, మహారాష్ట్రాలపై పడింది. ఆయా రాష్ట్రాల్లో దళారులను పెట్టుకుని.. వరిధాన్యం కొనుగోలు చేసి.. ఇక్కడికి అక్రమంగా తరలిస్తున్నారు. అయితే ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. తాజాగా కరా?టక, ఏపీ నుంచి ధాన్యం లోడుతో రాష్ట్రానికి వచ్చిన లారీలు పట్టుబడుతున్నాయి.17 జిల్లాల్లో 56 ఇంటర్‌స్టేట్ చెకింగ్‌లేవీ..ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ వడ్ల రవా ణా అరికట్టేందుకు రాష్ట్రంలోని 17 జిల్లాల్లో 56 ఇంటర్-స్టేట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలతో సర్వేలెన్స్ ఏర్పా టు చేసి, ఆకస్మిక తనిఖీలు చేస్తూ కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అగ్రికల్చర్, మార్కెటింగ్, కోఆపరేటివ్, పోలీసు శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్ర క్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అ యితే కరా?టక ధాన్యం లారీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ-కరా?టక రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన క ృష? వాసునగర్ చెక్‌పోస్టు వద్ద ఇటీవలనే అర్ధరాత్రి ఏడు ధాన్యం లారీలు రాగా ఒక లారీనే మాగనూరు పోలీసులు నల్లగట్టు సమీపంలో పట్టుకొన్నారు. దాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులకు సమాచారం అందించారు. ఆ అధికారులు మరుసటి రోజు వరిధాన్యం లోడును పరిశీలించి, ఎలాంటి చర్యలూ తీసుకోకుండానే కరా?టక పంపించారు.మానిటరింగ్ వదిలేసి.. మనీలాబింగ్ చేసి..రాష్ట్రంలో రావాణాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సరిహద్దుల్లో 15 చెక్ పోస్టులు ఉండేవి. వాటిని తొలగించడం, సివిల్ సప్లయి అధికారులు సైతం ఏర్పాటు చేశామన్న ఇంటర్ స్టేట్ చెక్ పోస్టుల్లో సిబ్బంది పర్యవేక్షణ లో పించడం, కొన్ని చెక్ పోస్టుల్లో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతోనే కరా?టక, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ధాన్యం వస్తున్నట్లు సమాచారంసన్నధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వడంతోనే ఇతర రాష్ట్రాల రైతులు తెలంగాణకు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. నిత్యం చెక్ పోస్టులపై మానిటరింగ్ చేయాల్సిన ా ధాన్యం తెలంగాణకు వస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ ఉన్నతాధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.ఆగని వరిధాన్యం అక్రమ రవాణాఏపీ నుంచి ధాన్యం తెలంగాణకు రాకుం డా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో వాడపల్లి, సాగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయినప్పటికీ అక్రమ రవాణా ఆగడం లేదు. మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సమయంలో 11 లారీలను పట్టుకుని పోలీసులు కేసులు నమోదు చేశారు.

# చౌక బియ్యం దొంగలు..!

భద్రాద్రి కొత్తగూడెం, : రేషన్ డీలర్లు, ఎమ్ ఎల్ ఎస్ పాయింటు సిబ్బంది రేషన్ బియ్యం అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న విష యాన్ని సివిల్ సప్ల అధికారులు గుర్తించారు. లారీకి నకిలీ రసీదుల కోసం మండల లెవెల్ స్టాక్ పాయింట్ (ఎం ఎల్ ఎస్) సిబ్బంది అందిన కాడికి దండుకొని తప్పుడు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి ఈ ఘరానా మోసానికి పాల్పడుతున్నట్లు ఎట్టకేలకు గు ర్తించారుప్రతి లారీకి రూ.50 వేలు వసూ లు చేసి ఇప్పటివరకు ఐదు సార్లు బియ్యాన్ని తరలించినట్లు తెలుస్తోంది. పేదలకు అందాల్సిన సన్నబియ్యం తరలించేందుకు జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి లారీలను మణుగూరుకు చెందిన రైస్ మిల్లర్ నరహరికి తరలించినట్లు అధికారులు గుర్తించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చౌక బియ్యం అక్రమ రవాణాపై చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ వివరాలను అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ శుక్రవారం వెల్లడించారు. బియ్యం అక్రమ రవాణాపై రాష్ట్ర విజిలెన్స్ టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఈ నెల 2వ తేదీన పాల్వంచలోని మండల లెవెల్ స్టాక్ పాయింట్ వద్ద నిఘా ఏర్పాటు చేశారు. ఆ సమయంలో ద్విచక్ర వాహనంపై ఒక యువకుడు స్టాక్ పాయింట్‌లోకి ప్రవేశించాడుఎమ్ఎల్ఎస్ పాయిం ట్ ఇంచార్జి సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ భానోత్ క ృష? కుమార్‌కు పత్రాలు అందజేయగా, వారు కొంత సమాచారం నమోదు చేసి తిరిగి ఆయనకు అందించారు. ఈ పరిణామంపై అనుమానంతో అధికారులు ప్రధాన గేటు వద్ద ఆ యువకుడ్ని ఆపి విచారించారు. అతని పేరు ప్రశాంత్ అని, ఆయ న స్టేజ్ వన్ కాంట్రాక్టర్ ఎస్ శ్రీనివాస్‌కు అసిస్టెంట్‌గా పని చేస్తున్నట్టు తెలిపారుఆయన తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ మార్కెట్ గోదాం, మల్లారం నుంచి సరఫరా కావలసిన సన్నబియ్యంను మోటా ర్ సైకిల్ ద్వారా జిపిఎస్ టాకింగ్ వ్యవస్థను మార్చి లారీ నెంబర్ టిఎస్ 29 టి 5139 కి సంబంధించిన ట్రాక్ షీట్ నెంబర్ 4346 తో కలిసి జిసిసి స్టాక్ పాయింట్ తెచ్చి అక్కడ ఎమ్మెల్యే పాయింట్ సిబ్బందినీ కలిసి నకిలీ ఎంట్రీలు నమోదు చేయించి తిరిగి పంపారని నిర్ధారించారుదీంతో అసలు లారీలో ఉన్న 300 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా తరలించినట్లు తేలింది. ఈ వ్యవహారంలో ఎంఎల్ఎస్ పాయింట్ సిబ్బంది, డీలర్లు కలిసి పత్రాలలో తప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి అధికంగా నష్టం కలిగించారు. పంచనామా, స్వీకార వాంగ్మూలాల ఆధారంగా ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకున్నారుస్టేజ్ కాంట్రాక్టర్ గుర్తింపు దర్యాప్తులో స్టేజ్ కాంట్రాక్టర్ ఎన్ శ్రీనివాసన్ అదుపులోకి తీసుకొ ని విచారించగా తాను, తన భార్య స రోజ పేరుతో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నానని, మణుగూరుకు చెందిన రైస్ మిల్లర్ నరహరికి చౌక బియ్యం మళ్ళించేందుకు జిపిఎస్ ట్రాకింగ్ వ్యవస్థను మార్చి లారీలను ఆ మెలకు తర లించేవాడినని అంగీకరించాడు. అం దుకుగాను ప్రతిఫలంగా లారీకి రూ. 50 వేలు చొప్పున 5 సార్లు తరలించినట్టు అంగీకరించాడుటీఎస్ 29 టి 5139 లారీ నగిరి పేట అవుట్ స్కర్ట్ లో గుర్తించి డ్రైవర్ అనిల్ కుమార్ ను విచారించగా రైస్ మిల్లర్ చేసుకొని పంచుల సమక్షంలో చౌక బియ్యాన్ని రికవరీ చేశారు. తదుపరి విచారణలో ఎమ్మెల్యేస్ పాయింట్ ఇంచార్జ్ సత్యవతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ క ృష? కుమార్ ఇద్దరూ తప్పిదాలను అంగీకరించారుహమాలి నాగరాజు సహ కారంతో పలు చౌకడిపో డీలర్ల ఒత్తిడికి నకిలీ ఎంట్రీలు నమోదు చేసిన ట్లు వెల్లడించారు.

## గిరిజన విద్యాభివృద్ధి ప్రదాత గూగులోతు హతీరాం నాయక్ 11వ వర్ధంతి

**తెలంగాణ గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్.**

మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. %ూ%5, తరంగాలు:మహబూబాబాద్ పట్టణంలోని బాబు నాయక్ తండకు చెందిన కీర్తిశేషులు గిరిజన విద్యా సంక్షేమ అభివృద్ధి ప్రదాత గిరిజన నాయకుడు హతిరామ్ 11వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ అయన సతీమణి గుగులోత్ లక్ష్మి సారధ్యంలో ఎంపీపీఎస్ పత్తిపాక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థిలకి పాఠశాల ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి అధ్యక్షాతన పాఠశాల ల్లో విద్యార్థిని, విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ పెన్నులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గిరిజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ చదివే మనిషికి ఆయుధమని విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని చదువుతోటే సమాజంలో అసమానతలను



రూపుమాపొచ్చుని హతిరాం నాయక్ ఈ ప్రాంతంలో అనేకమందికి విద్యానంధించి విద్యాతొ పాటు బడుగు బలహీన వర్గాల ప్రజలకు సే వలందించారు వారి ఆశయ సాధన కోసం అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.జర్నలిస్ట్ ముఖేష్ మనోహర్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# మై కాలనీ సేఫ్ అనే నినాదంతో ముందుకువెళ్దాం



**సీసీ కెమెరాల అవగాహన కార్యక్రమంలో**
**మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 05, తరంగాలు:మహబూబాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో కాలనీవాసులతో టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో నివాసముండే ఉద్యోగస్థులు, వ్యాపారస్థులు, కాలనీ పెద్దలందరు కలిసి మై కాలనీ సేఫ్ అనే నినాదంతో వారి వారి కాలనీలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని, తద్వారా దొంగతనాలు నివారించవచ్చని తెలియపరచారు, అంతేకాకుండా ప్రతీ ఒక్కరు సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగిఉండాలని అట్టి నేరాలపట్ల జాగ్రత్త వహించాలని,తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ బాధ్యులు మరియు టౌన్ పీఎస్ అడ్మిన్ ఎస్సై టి ప్రశాంత్ బాబు, సైబర్ క్రైమ్ ఎస్సై బి కరుణాకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శబరిమలకు వెళ్లొస్తుండగా అనంతలోకాలకు

రామేశ్వరం: తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో( శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నలుగురు అయ్యప్ప భక్తులుమ ృతి చెందారు. వేగంగా వస్తున్న లారీ ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. రోడ్డు పక్కన కారు ఆగి ఉందని, లారీ ఢీకొన్న సమయంలో అందులో ఉన్న వారందరూ నిద్రలో ఉన్నారని పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా, మరొకరికి గాయాలయ్యాయి. చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బాధితులు శబరిమల యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్నారు. మ ృతుల్లో ముగ్గురు విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం కొరాపు కొత్తవలస గ్రామానికి చెందినవారు కాగా, నాలుగో వ్యక్తి గజపతినగరం



మండలం మరుపల్లి గ్రామానికి చెందినవారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

RNI . TELTEL / 2022 / 83463

# ఏఐ వర్సిటీలో నైపుణ్య శిక్షణ




హైదరాబాద్, 05డిసెంబర్ ( తరంగాలు) : ఆస్ట్రేలియాకు చెందిన డీకిన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కృత్రిమ మేధకు సంబంధించిన నైపుణ్య శిక్షణ కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్)ను ఏర్పాటు చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ఆస్ట్రేలియాతో కీలక ఒప్పందం చేసుకుంది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్యా మంత్రి జూలియన్ హిల్‌తో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు ఎంవోయూ వివరాలను వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పా టు చేయనున్న ఏఐ యూనివర్సిటీలో ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పనున్నట్టు తెలిపారు. డీకిన్ అప్లయిడ్ ఆర్టిఫిషియల్ ఇన్‌స్టిట్యూట్ ఈ ఎక్సెలెన్స్ సెంటర్‌ను రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నిర్వహిస్తుందని వివరించారు. దేశంలోనే ఈ తరహా నైపుణ్య శిక్షణ కేంద్రం మొట్టమొదటిదని స్పష్టం చేశారు. కాలేజీల నుంచి అకడమిక్ గ్రాడ్యుయేట్లను కాకుండా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో కూడిన ప్రతిభావంతులను తయారు చేయాలన్న లక్ష్యంతోనే ఆస్ట్రేలియా ప్రభుత్వంతో ఈ భాగస్వామ్య ఒప్పందం చేసుకున్నట్టు ఆయన చెప్పారు. విదేశీ విశ్వవిద్యాలయాలను రాష్ట్రానికి తీసుకురావడానికి సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఒప్పందం జరిగిందని వెల్లడించారు. ప్రభుత్వ పాలన, ఆరోగ్యం, విద్య, ఐటీ, లైఫ్ సైన్సెస్, వ్యవసాయం, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మెటల్స్ రంగాల్లో పరిశోధన, నైపుణ్య శిక్షణ అందజేయడానికి ఈ సెంటర్ ఎక్స్ లెన్స్ ఉపయోగపడుతుందని, డిజిటల్ ఇండియా భవిష్యత్తుకు తెలంగాణా ముఖ ద్వారం కానుందని పేర్కొన్నారు. 'రాష్ట్రంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో కూడా నైపుణ్య శిక్షణ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల ఆస్ట్రేలియాను సందర్శించిన సందర్శంగా డీకిన్ యూనివర్సిటీని రాష్ట్రంలో క్యాంపస్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించాం. తెలంగాణాలో నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన ఎకోసిస్టం ఉంది. దీనికి ఈ ఎక్స్ లెన్స్ సెంటర్ సేవలు అందించడానికి కూడా ఆస్ట్రేలియా అంగీకరించింది' అని వివరించారు. ఎంఓయూ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయి క్రిష?, ఆస్ట్రేలియా ప్రతినిధులు క్యామ్ గ్రీన్, కరేన్ సాండర్ కాక్, నథానియెల్ వెబ్, స్టీవెన్ బిడిల్, హిల్లరీ మెక్ గీచి, స్టీవెన్ కానోలీ, విక్రం సింగ్, ఐటీ శాఖ చీఫ్

## దండుగోపాలపురంలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ 3-ఒ




సంతబొమ్మాలి 05డిసెంబర్ ( తరంగాలు) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాలపురంలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ 3-%ా% ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులును సాదరంగా స్వాగతం పలికారు. పాఠశాలను పూలదండలతోనూ మావిడాకులు కారణాలతోని అలంకరించారు. పాఠశాల ఆవరణలో ఒక పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో 315 మంది విద్యార్థులు 248 మంది తల్లిదండ్రులు ఉపాధ్యాయులుతో పాటు ఆప్తాల్మిక్ ఆఫీసర్, గ్రామ పెద్దలు అట్టాడ.తిరుపతిరావు, వసంతరావు, అశోక్, చక్రవర్తి, ఇందిరా, తులసమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ భారతి, వైస్ చైర్మన్ బాలరాజు పాల్గొన్నారు. తరగతి టీచర్లు వారి పిల్లల ప్రగతిని, ప్రవర్తనను తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులం దరూ ఫోటో బూతు ని సందర్శించి వారి పిల్లలతో ఫోటోలు తీసుకున్నారు. ఈ సందరంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. గంగన్న కార్యక్రమం గురించి వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని సమాజాన్ని పాఠశాలకు రప్పించి పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేయుట దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తల్లితండ్రులు వారి వారి పిల్లల చదువుతీరు పట్ల చర్చించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ పుస్తక ప్రదర్శన, బోధనాభ్యసన సామగ్రిని తల్లిదండ్రులు పరిశీలించారు. తరువాత తల్లిదండ్రులు గ్రామ పెద్దలతో బాల్యవివాహాలను నిరోధించాలని ప్రతిజ్ఞ చేయించారు. చివరగా విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు

## గోవిందపురంలో మెగాఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష



వజ్రపుకొత్తూరు 05డిసెంబర్ ( తరంగాలు) : పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరు గుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. శుక్రవారం వజ్రపు కొత్తూరు మండలం గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలోజాతీయ సేవా పథకం ( ఎన్ ఎ ఎస్ ఎస్ ) కార్యక్ర మంలో భాగంగా శ్రీకాకుళం జేమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శిరీష ,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణలుకలిసి ప్రారంభించారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గోవింద పురం పంచాయతీ ( పూండీ) ప్రజలతోపాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలుఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకో వాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందపురం జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, టిడిపి సీనియర్ నాయకులు గోవిందా పాపారావు, సైన బాలాజీ ,తిమ్మల క ృష?, మదనాల జోగారా వు,అఖిల్ , కోణారి కిరణ్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రూప్ సుందర్, ఉపాధ్యాయులు రాంబాబు, భాగ్యలక్ష్మి , ఝాన్సీ , శోభారాణి , ఆలేఖ్య, సౌజన్య, వాణి , రమణ, పున్నయ్య ,

## ముందస్తు బగ్గు జన్మదినోత్సవ వేడుకలు



పోలాకి 05డిసెంబర్ ( తరంగాలు) : అభిమాన నాయకుడు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి జన్మదినోత్సవ వేడుకలకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. శుక్రవారం శాసనసభ్యులు స్వగ్రామం మబగాంలో ముందస్తుగా పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సత్కరించారు. రేపు డిసెంబర్ 7వ తేదీన స్థానిక శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి జన్మదినం సందఠరేగా నరసన్నపేట పార్టీ మండల అధ్యక్షులు అడపా చంద్రశేఖర్ కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా గోడ పత్రిక ఎమ్మెల్యే దంపతులు ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ రావాడ కృష? పట్టణ అధ్యక్షులు కింజరాపు రామారావు, నీటి సంఘం అధ్యక్షులు శిమ్మ లక్ష్మణరావు, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి బగ్గు రవికుమార్, కోలా తిరుమల పలువురు కార్యకర్తలు పాల్గొన్నా

# బరిలో గెలుపు గుర్రాలు




ఇబ్రహీంపట్నం, 05డిసెంబర్ ( తరంగాలు) : సర్పంచ్ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. రాజకీయ పార్టీలు అన్ని పంచాయ తీల్లో తమ గెలుపు గుర్రాలను బరిలోకి దించాయి. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద యథావిధిగా ఉంది. వీరే కాకుండా ఇండిపెండెంట్లుగా మరికొందరు పోటీలో నిలబడ్డారు. వీరితో నామినేషన్లను ఎలా ఉపసంహరింపజేయాలన్న దానిపై ముఖ్య అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారురెబల్స్కు, స్వతంత్ర అభ్యర్థులకు తాయిలాల ఆశ చూపేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అభ్యర్థులకు పెద్ద టాస్కా మారింది. ఓటర్లు దేనికి లొంగుతారో, వారిని ఎలా ప్రలోభాలకు గురిచేయా లన్న ఆలోచనలో మునిగిపోయారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయివీటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు మహాశయులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే ధ్యేయంగా ర్యాలీలు తీస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటాలనుకుంటున్నాయిఅన్ని గ్రామాల్లో హోరాహోరసర్పంచ్ ఎన్నికల్లో పార్టీల సింబల్స్ ఉండనప్పటికీ... రాజకీయ వేడి మాత్రం ఖాయంగా ఉంది. ఆయా పార్టీలకు బలమైన పునాదులున్న గ్రామాల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులను రంగంలోకి దించారు. ఆరుట్ల, పోల్కంపల్లి, రాయపోల్, తులేకలాన్, తులేఖుర్దు, మేడిపల్లి, నందివనపర్తి, లోయపల్లి, రంగాపూర్, జాపాల వంటి గ్రామాల్లో హోరాహోరీ పోరు ఉండనుందికొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్, మరికొన్ని గ్రామాల్లో బీజేపీ వర్సెస్ సీపీఎం మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూ ర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి మహిళలకే పెద్దపీసర్పంచ్ ఎన్నికల్లో మహిళలకే ప్రభుత్వం పెద్దపీట వేసింది. దాదాపు మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్, వార్డు

## తిలారు మెగా పేరెంట్స్ మీటింగ్‌లో మాజీ ఎంపీపీ రామకృష్ణ



కోటబొమ్మాలి 05డిసెంబర్ ( తరంగాలు) :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో మెగా పేరెంట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మాజీ ఎంపీపీ తర్ర రామక ృష? పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు మంచి క్రమశిక్షణ అందించి తల్లి తండ్రులను పెద్దలను, గౌరవించే విధంగా ఉండాలని మంచి ఫలితాలు తీసుకు రావాలని కోరుతూ అలాగే తిలారు గ్రామంలో ఉన్న స్కూల్స్ మరియు గవరంపేట స్కూలు సమస్యలు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ద ృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## జీవీఎంసీ 2వ వార్డులో కోటి సంతకాలు కార్యక్రమంలో సిరమ్మ



తగరపువలస 05డిసెంబర్ ( తరంగాలు) : జీవీఎంసీ 2వ వార్డు పరిధి మూడమ్మవార్ల దరి అనిట్స్ కళాశాలకు పోవు రహదారి వద్ద 2వ వార్డు అధ్యక్షులు చిల్ల భాస్కర రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం కోటి సంతకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షు రాలు సిరమ్మ,తన తండ్రి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ విద్య , వైద్యం ప్రజలకనీస హక్కు అని , ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అక్రరమాని మంగరాజు,జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగీ హరికిరణ్ రెడ్డి,వార్డు ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, భీమిలి నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి, చెట్ల ఎల్లయ్య రెడ్డి, గుండాసి మధు నాయుడు,కదిరి ఏళ్ళజీ ,ఆర్.ప్రభాకర్ నాయుడు, చిల్ల సూర్యనారాయణ రెడ్డి, తేడ్లపు అప్పలరాజు, పీతల వెంకట అప్పారావు, సరగడ శివాంజనేయ రెడ్డి, సీరపు శ్రీరాములు, కొయ్య వెంకటలక్ష్మి, ఇంజి వరలక్ష్మి, రామాయమ్మ, నమ్మి సత్తిబాబు, నమ్మి రాము, చిల్ల సూరి నరసయ్య రెడ్డి, సి.పి. రెడ్డి, చిల్ల సూరిబాబు, తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు. చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వం నిర్బంధాన్ని ఎత్తివేయాలి

### వామపక్ష నాయకులు ఎడిషనల్ ఎస్పీకి వినతి





వజ్రపుకొత్తూరు 05డిసెంబర్ ( తరంగాలు) :ప్రభుత్వ నిర్బంధాన్ని ఎత్తివే యాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ శుక్రవారం అడిషనల్ ఎస్పీ పి శ్రీనివాసరావు కి వామపక్ష నాయ కులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్య దర్శి చాపర వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కో నారి మోహనరావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొన్న. శ్రీనివాసరావు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడాన్ని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానాన్ని ప్రభుత్వ యంత్రాంగ%శీ% ద ృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజల హక్కులు కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కార్గో ఎయిర్పోర్ట్ రద్దు చేయాలని, థర్మల్ పవర్ ప్లాంట్ రద్దు చేయాలని కోరుతూ ధర్నాలు చేయడానికి ప్రభుత్వం అనుమతులు నిరాకరించడాన్ని వారు గుర్తు చేశారు సభలు , సమావేశాలుకు అనుమతులు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని వారన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం, సభలు, సమావేశాలు జరుపుకునే హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

## ఉత్తమ పౌరులను అందించే బాధ్యత గురువులదే




భీమునిపట్నం05డిసెంబర్ ( తరంగాలు) : భీమిలి హైస్కూల్, జూనియర్ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ విద్యార్థులకు మంచి మార్కులు తీసుకురావడంతో పాటు సమాజానికి ఉత్తమ పౌరులను అందించే బాధ్యత కూడా గురువులదేనని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్కూల్లో పిల్లల నడవడిక.. ప్రవర్తన.. తెలుసుకోవడం ద్వారా వారు చెడు మార్గంలో వెళ్లకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. వందేళ్ల చరిత్ర గల భీమిలి హైస్కూల్ ను ప్రభుత్వ నిధులు సహా సీఎస్ఆర్, దాతల సహాయం తీసుకుని మోడల్ స్కూల్ గా అభివ ృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యారంగాన్ని పటిష్టం చేయడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా 16,347 మంది టీచర్లను నియమించామని, ఏఐ ల్యాబ్స్.. నాణ్యమైన భోజనం.. మౌలిక వసతులు.. కల్పించా మన్నారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖకు రావడం వల్ల భవిష్యత్ లో స్థానిక విద్యార్థుల ఉద్యోగ భద్రతకు భరోసాగా ఉంటుందని చెప్పారు

## భక్తి, భజనలు తో దుర్గమ్మ దీక్షలు



కోటబొమ్మాలి 05డిసెంబర్ ( తరంగాలు) : శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాలి మండలం లో భవానీ భక్తులు ఈ ఏడాది పెద్ద ఎత్తున దీక్షలు చేపట్టి ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు విజయవాడలో ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న చండియాగానికి సిద్ధమౌతున్నారు. కోటబొమ్మాలి మండలం లోని పలు దుర్గమ్మ సన్నిధానాలలో సుమారుగారెండు వేల మంది భవానీ స్వాములు బయలు దేరానున్నారు..

## విద్యతో పాటు నైపుణ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



పొందూరు 05డిసెంబర్ ( తరంగాలు) : పొందూరు మండలం లోలుగు గ్రామంలో కేజీబీవీ స్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్ మీటింగు కు అతిథులుగా టీడీపి మండల పార్టీ అధ్యక్షులు చిగిల పల్లి రామ్మోహన్, కూటమి నాయకులతో పాటు స్కూల్ ఎస్ ఎం సి చైర్మన్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివ ృద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని తెలిపారు. అభ్యసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో నూతన సంస్కరణలు ప్రభుత్వం, తీసుకురాబోతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పేరెంట్ -టీచర్ మీటింగ్ అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలో ఉన్న వసతులు, బోధన నాణ్యత వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్. లలిత కుమారి, సహోపాధ్యాయులు, బాడాన శేషగిరి, బలగ శంకర్ భాస్కరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463
శనివారం 6 డిసెంబర్ 2025

# హీట్ పెంచిన రష్మిక.. అదిరిపోయే లుక్స్ లో..



ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన్న గత కొంతకాలంగా వరుస సినిమాలతో మంచి విజయాలను అందుకుంటున్న విషయం తెలిసిందే. అలా స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. అయితే కొంతమంది ఆకతాయిలు మాత్రం చాలా అసభ్యకరంగా సోషల్ మీడియాలో ఈమె ఫోటోలను తీర్చిదిద్ది.. ఆ ఫోటోలు షేర్ చేయడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది రష్మిక. ముఖ్యంగా అధునాతన టెక్నాలజీ అయిన ఏఐ ను తప్పుదోవ పట్టిస్తూ రష్మిక బికినీ వేసుకున్నట్టు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి.. ఆమెను మరింత ఇబ్బందులకు గురి చేశారుఇకపోతే దీనిపై ఇటీవల స్పందించిన రష్మిక మందన్న కూడా ఏఐ వాడకంపై మండిపడింది. మనుషుల్లాగా ప్రవర్తించండి అంటూ ఆకతాయిలను హెచ్చరించింది. ఇకపోతే ఇప్పుడు తన ఉనికిని చాటుకుంటూ ఒక మ్యాగజైన్ కోసం ఇచ్చిన ఫోజులకి ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. విషయంలోకి వెళ్తే.. హాలీవుడ్ రిపోర్టర్ అనే మ్యాగజైన్ కవర్ పేజీ కోసం చాలా హుందాగా ట్రెండీ లుక్ లో ఫోటోలకు ఫోజులిచ్చి అందరి దృష్టిని ఆకట్టుకుంది రష్మిక. వైట్ షర్టు, బ్లాక్ కోట్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో బ్లాక్ కలర్ షాట్ ధరించింది. గం బూట్స్ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది రష్మిక. తర్వాత మరికొన్ని ఫోటోలను షేర్ చేసింది. మొత్తానికైతే ఈ మ్యాగజైన్ కోసం రష్మిక ఇచ్చిన లుక్స్ కి అభిమానులు కూడా హీటెక్కిపోతున్నారు. ప్రస్తుతం రష్మికకు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయిరష్మిక పర్సనల్ విషయానికి వస్తే.. ప్రముఖ హీరో విజయ్ దేవరకొండతో గీతాగోవిందం సినిమా సమయంలోనే పరిచయం ఏర్పడగా.. అప్పటి నుంచే ఇద్దరు ప్రేమలో ఉన్నారనే వార్తలు వినిపించాయి. దీనికి తోడు వీరిద్దరి కాంబినేషన్లో డియర్ కామ్రేడ్ సినిమా కూడా వచ్చింది. ఇక ఇప్పటినుంచి ఇద్దరు చట్టాపట్టాలేసుకొని తిరుగుతూ ఎన్నోసార్లు కెమెరా కంటపడ్డారు. అంతేకాదు పలు ఈవెంట్లకి కలిసి హాజరవుతూ అందరిని ఆశ్చర్యపరిచారు. పైగా పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ క్లారిటీ ఇవ్వలేదు. దీనికి తోడు ఇటీవల రహస్యంగా నిశ్చితార్థం కూడా చేసుకున్నారుఇకపోతే తమ నిశ్చితార్థం పై రష్మిక ఓపెన్ అయ్యింది కానీ విజయ్ దేవరకొండ మాత్రం స్పందించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఫిబ్రవరిలో వివాహం చేసుకోబోతున్నారు అంటూ వార్తలు రాగా.. దీనిపై కూడా రష్మిక స్పందించింది. దీనిపై రష్మిక మాట్లాడుతూ.." నేను వివాహాన్ని తిరస్కరించడానికి లేదా ధ్రువీకరించడానికి ఇష్టపడడం లేదు. ఎందుకంటే దాని గురించి ప్రతిదానికి సమయం వస్తుంది. ఆ సమయం వచ్చినప్పుడు ఆ విషయాలపై స్పందిస్తాను. అప్పటివరకు నేనేం చెప్పను " అంటూ పెళ్లి వార్తలపై తనదైన శైలిలో కామెంట్ చేసింది రష్మిక. దీంతో వీరిద్దరి పెళ్లి వార్తలపై ఎటువంటి స్పష్టత రాకపోవడంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు



# ఇతరుల జీవితాలతో ఆడుకోవడం అలవాటు – రకుల్

దాంతో సౌత్ లో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కు వెళ్ళిపోయింది. అక్కడే అడపాదడపా సినిమాలలో చేస్తూనే.. ప్రముఖ నటుడు, బాలీవుడ్ నిర్మాత అయిన జాకీ భగ్నానీనీ ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది ఈ ముద్దుగుమ్మ.%ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ అనే సినిమాతో మంచి ప్రేక్షకాదరణ పొందిన ఈయన.. ఆ తర్వాత పలువురు స్టార్ హీరోలకు జోడిగా నటించి, తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత కాలంలో ఈమె నటించిన చిత్రాలు డిజాస్టర్ గా నిలవడంతో అవకాశాలు తగ్గుముఖం పడ్డాయి. దీనికి తోడు మన్మధుడు 2 చిత్రంలో తండ్రి వయసున్న హీరో పక్కన హీరోయిన్ గా నటించడమే కాకుండా బోల్డ్ సన్నివేశాలలో నటించి అందరి చేత విమర్శలు కూడా ఎదుర్కొందిదాంతో సౌత్ లో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కు వెళ్ళిపోయింది. అక్కడే అడపాదడపా సినిమాలలో చేస్తూనే.. ప్రముఖ నటుడు, బాలీవుడ్ నిర్మాత అయిన జాకీ భగ్నానీనీ ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. వివాహం అనంతరం తన భర్త గురించి వచ్చిన రూమర్స్ పై స్పందించింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను సృష్టిస్తూ ఇతరుల జీవితాలతో ఆడుకోవడం అలవాటైపోయింది అంటూ ట్రోలర్స్ పై రూమర్స్ క్రియేట్ చేసే వారిపై మండిపడిందితాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో వస్తున్న రూమర్స్ పై స్పందిస్తూ.. ఇండస్ట్రీలో ఒడిదుడుకులు సహజమని చెప్పిన రకుల్ ప్రీత్ సింగ్.. దివాలా తీసారని, కంపెనీ మూసేశారనే వార్తలపై స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. "క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి ప్రజలు అలవాటు పడ్డారు. వాస్తవానికి తప్పుడు వార్తలకు చాలా వ్యత్యాసం ఉంది. నిజానిజాలు నాకు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. ముఖ్యంగా చిత్ర పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండటమే మంచిది.



## ఫ్లాప్ సినిమాను
# వెనకేసుకొచ్చిన రివాల్వర్ బ్యూటీ!

ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు కామెంట్లు అంతే ఆసక్తికరం. ఫ్లాప్ సినిమా గురించి పాజిటివ్ గా మాట్లాడుతుందేంటి? అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు.దసరా తర్వాత కీర్తి సురేష్ కి విజయం అందని ద్రాక్షగానే మారింది. దసరా అనంతరం ఏడు సినిమాల్లో నటించింది. వాటిలో ఒకటి రెండు చిత్రాలు తప్ప మిగిలిన సినిమాలన్నీ ఫ్లాప్ అయినవే.మామన్నన్కలి లాంటి చిత్రాలే విజయాలుగా కనిపిస్తున్నాయి. భోళాశంకర్ సిరెన్, రఘుతాతబేబీ జాన్ఉప్పుకప్పు రంబు అన్నీ ఫ్లాప్ అయిన చిత్రాలే. తాజాగా రిలీజ్ అయిన %-%రివాల్వర్ రీటా% కూడా ఆ జాబితాలో చేరిపోయింది. ఈ సినిమాపై అమ్మడు చాలా ఆశలు పెట్టుకుంది. కానీ వాటిని అందుకోవడంలో విఫలమైంది. క్రైమ్ కామెడీ చిత్రంగా రిలీజ్ అయిన సినిమా చూసి జనాలు పెదవి విరిచేసారునటి వ్యక్తిత్వానికి దగ్గరగా . అయితే ఈ సినిమాలో నవ్వించడానికి తానెంతో కష్ట పడినట్లు కీర్తి తెలిపింది. కఠినమైన భావోద్వేగంగా పేర్కొంది. సినిమాలో ఆ పాత్ర తన వ్యక్తిత్వానికి చాలా దగ్గరగా ఉంటుందని తెలిపింది. పని ఒత్తిడిలో ఉన్నప్పుడు ఇలాంటి సినిమా తనకు రీఫ్రెష్ మెంట్ గా ఉంటుందంది. డైలాగులను బట్టి పట్టడం..పదిసార్లు రిహార్స ల్స్ చేసి నటించే సినిమా కాదని... అనుకోకుండా సహజంగా పండిచాల్సిన కామెడీ రోల్ అని తెలిపిందిమహానటి ఇమేజ్ తోఈ వ్యాఖ్యలపై నెటిజన్లు కామెంట్లు అంతే అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. వరుస ఫ్లాప్ ల్లో ఉన్న కీర్తి సురేష్ తనని తాను ఈ రకంగా డిపెండ్ చేసుకుం టుందా? అంటున్నారు.

# హైదరాబాద్ బ్యూటీ
# కథ, పాత్ర తెలుసుకోకుండానే!



హీరోయిన్ ఎవరైనా కథ, అందులో తన పాత్ర తెలియకుండా ఏ సినిమాకు కమిట్ అవ్వదు. అలా కమిట్ అయిందంటే? అది దర్శకులపై తనకున్న నమ్మకం మాత్రమే కారణమవుతుంది.హీరోయిన్ ఎవరైనా కథ, అందులో తన పాత్ర తెలియకుండా ఏ సినిమాకు కమిట్ అవ్వదు. అలా కమిట్ అయిందంటే? అది దర్శకులపై తనకున్న నమ్మకం మాత్రమే కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో దర్శక, నటుల మధ్య ఉన్న ర్యాపో కారణంగానూ ఇలాంటి సన్నివేశం కనిపిస్తుంది. తాజాగా హైదరాబాద్ బ్యూటీ అతిది రావు హైదరీ కూడా అంతేనంటోంది. పాత్రల కంటే నిర్మాతలు, దర్శకులే తనను ఎక్కువగా ఉత్సాహపరుస్తారంది. ఎందుకంటే తానెప్పుడు దర్శకుల బిడ్డనే అంటుంది. వాళ్ల అభిరుచుకి తగ్గట్టు ఉండటమే తన పని అంది.పాత్ర గురించి తెలుసుకోనంది. ఏం జరుగుతుందో తెలియని చీకటి గదిలోకి వెళ్తోన్న చిన్న పిల్లాడిలా తాను ఉండాలనుకుంటుంటానంది. తాను ఏ పాత్ర ఎంచుకున్నా? అందులో సీతాకోక చిలుకలా ఎగరాలనుకుంటుంటానంది. ఏ సినమాకు సంతకం చేసినా? పాత్రల పరంగా అలా ఉండాలి? ఇలా ఉండాలి? అని ఎలాంటి సలహాలు ఏ దర్శక, రచయితకు ఇవ్వనని, వారు అప్రోచ్ అయ్యే విధానంతోనే సగం కమిట్ మెంట్ జరిగిపోతుందంది. తాను అలా కాకుండా మరోలా సినిమా కమిట్ అయితే ఎంతో అసౌకర్యంగా అనిపిస్తుందని తెలిపిందినటిగా అదితిరావ్ హైదరీ ఇప్పటికే అన్ని భాషల్ని చుట్టేసింది. మాలీవుడ్తో మొదలై బాలీవుడ్, కోలీవుడ్, టాలీవుడ్ అన్ని పరిశ్రమల్లోనూ పని చేసింది. ఎక్కువగా హిందీ సినిమాలే చేసింది. అయితే నటిగా ఆ భాషలో సాధిం చాల్సినంత సక్సస్ అయితే సాధించలేదు. బాలీవుడ్ టఫ్ కాంపిటీషన్ నడుమ అమ్మడు నిలబడలే కపోయింది. ఈ క్రమంలో వివిధ భాషల్లో ప్రయాణాన్ని కొనసాగించింది. టాలీవుడ్ లో %-%సమ్మోహనం%-% సినిమాతో లాంచ్ అయింది. అటుపై %-%అంతరిక్షం%-%లో నటించింది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన %-%వీ%-% లోనూ నటించింఅనంతరం సిద్దార్థ్, శర్వానంద్ నటించిన %-%మహా సముద్రం%-%లో కనిపించింది. ఆ తర్వాత అమ్మడు హిందీ, తమిళ్ లో పని చేస్తోంది. రెండేళ్ల క్రితం వెబ్ సిరీస్ ల్లోకి ఎంట్రీ ఇచ్చింది. %-%తాజ్%-, -%హీరామండి%-% లాంటి హిట్ సిరీస్ ల్లోనూ భాగమైంది. ప్రస్తుతం %-%ఓ సాతి రే%-%లోనూ నటిస్తోంది. ఇటీవలే తెలుగు సినిమాలపై మరోసారి ఆసక్తిని వ్యక్తం చేసింది.



# ఎల్లో డ్రెస్?లో 'భాగ్యం'

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉంటూ, తన గ్లామర్?తో నెటిజన్లను ఆకట్టుకునే నటి భాగ్యశ్రీ బోర్సే. వరుస సినిమాలతో బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్?ను పలకరించడం మాత్రం మర్చిపోరు.సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉంటూ, తన గ్లామర్?తో నెటిజన్లను ఆకట్టుకునే నటి భాగ్యశ్రీ బోర్సే. వరుస సినిమాలతో బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్?ను పలకరించడం మాత్రం మర్చిపోరు. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు ఇంటర్నెట్?లో వైరల్ అవుతున్నాయి. లేత పసుపు రంగు స్లీవ్?లెస్ డిజైనర్ డ్రెస్?లో అచ్చం సూర్యకాంతిలా మెరిసిపోతున్నారు"సన్?షైన్ స్టేట్ ఆఫ్ మైండ్" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్?కు తగ్గట్లే, ఆమె మోము వెలిగిపోతోంది. ఆ సింపుల్ లుక్?లో ఉన్న మెరుపులు చూసి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు. నిజానికి కెరీర్ ఆరంభంలో భాగ్యశ్రీని ఇండస్ట్రీలో అందరూ కేవలం గ్లామర్ డాల్?గానే చూశారు. ఆమె నటించిన 'మిస్టర్ బచ్చన్', ఆ తర్వాత విజయ్ దేవరకొండతో చేసిన 'కింగ్డమ్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ కష్టమే అని చాలామంది భావించారుఆమె కేవలం పాటలకు, గ్లామర్ పాత్ర లకు మాత్రమే పరిమితం అవుతారని, నటన రాదనే విమర్శలు కూడా గట్టిగానే వినిపించాయి. కానీ ఆ విమర్శలన్నింటినీ ఆమె ఒక ఛాలెంజ్?గా తీసుకు న్నారు. ఆ తర్వాత వచ్చిన 'కాంత' సినిమాతో తనలోని అసలైన నటిని బయ టకు తీశారు.భాగ్యశ్రీ నటనకు మాత్రం మంచి మార్కులు పడ్డాయిగ్లామర్ ఇమేజ్ నుంచి బయటకు వచ్చి, ఎమోషనల్ పాత్రలో ఒదిగిపోయిన తీరు విమర్శకులను మెప్పించింది. గ్లామర్ పాత్రలే కాదు, పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు కూడా చేయగలనని ఆ సినిమాతోనే నిరూపించుకున్నారు. ఇక ఇప్పుడు లేటెస్ట్?గా వచ్చిన 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాతో భాగ్యశ్రీ తన స్థాయిని పూర్తిగా మార్చుకున్నారు

## నాని సినిమా ముందే
# ఖర్చీఫ్ వేస్తున్న నెట్ ఫ్లిక్స్..?

నాని సినిమా ఐతే చాలు బ్లైండ్ గా వెళ్లొచ్చు అని నెట్ ఫ్లిక్స్ ఫిక్స్ అయ్యింది. ఎందుకంటే స్వతహాగా స్టార్ గా ఎదిగిన నాని స్టోరీ సెలక్షన్స్ లో ది బెస్ట్ అనిపించుకుంటూ వస్తున్నాడు.%న్యాచురల్ స్టార్ నాని సినిమా అంటే చాలు ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ ముందే రైట్స్ కొనేస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న ది ప్యారడైజ్ సినిమాకు భారీ డీల్ సెట్ చేసుకుంది నెట్ ఫ్లిక్స్. నాని సినిమాలు నెట్ ఫ్లిక్స్ లో మంచి వ్యూస్ రాబడుతున్నాయి. అంతేకాదు తన రేంజ్ కి తగిన సినిమాలతో నాని కాన్ స్టంట్ హిట్ మేనియా కొనసాగిస్తున్నాడు. అటు థియేట్రికల్ లో సక్సెస్ సాధిస్తున్న నాని సినిమాలు ఓటీటీ రిలీజ్ తర్వాత డబల్ హిట్ అనిపించుకుంటున్నాయి. ఓటీటీలో రిపీటెడ్ గా చూసేలా నాని సినిమాల కంటెంట్ ఉంటున్నాయి. అందుకే నాని సినిమాలను మిగతా ఓటీటీలు పోటీకి రాకముందే నెట్ ఫ్లిక్స్ ఖర్చీఫ్ వేస్తుంనాని సుజీత్ సినిమా రైట్స్..ఈ క్రమంలో ది ప్యారడైజ్ సినిమా డిజిటల్ రైట్స్ సొంతం చేసుకుంది నెట్ ఫ్లిక్స్. ఐతే ప్యారడైజ్ మాత్రమే కాదు నెక్స్ట్ నాని చేయబోతున్న సుజీత్ సినిమా రైట్స్ కి కూడా నెట్ ఫ్లిక్స్ భారీ డీల్ ముందు ఉంచిందట.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com